# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,106 | పేజీలు -12 | గురువారం - 12 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## మూడు కార్పొరేషన్లుగా
# హైదరాబాద్ విభజన
### మూడు సంస్థలకు వేర్వేరుగా కమిషనర్ల నియామకం

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- సైబరాబాద్, మల్కాజ్‌గిరి పేర్లతో రెండు కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- పాలన వికేంద్రీకరణ, పౌర సేవలు మెరుగుపరచడమే లక్ష్యం
- మొత్తం 300 వార్డులు, 60 సర్కిళ్లతో నగర పాలన పునర్వ్యవస్థీకరణ




హైదరాబాద్: హైదరాబాద్ మహానగర పాలనలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాలనా సౌలభ్యం, అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను మూడు కార్పొరేషన్లుగా విభజించింది. మిగతా.. 2లో



## కొడంగల్ లో ఓటేసిన సీఎం..
### మధిరలో డిప్యూటీ సీఎం

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రముఖులు
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి
- కేంద్రమంత్రి బండి సంజయ్, కామారెడ్డిలో షబ్బీర్ అలీ..



### ఓటరు మహాశయులకు నమస్కారం
## కిషన్ రెడ్డి ఎలక్షన్ ట్వీట్

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరిన కిషన్ రెడ్డి
- గత 12 ఏళ్లలో మున్సిపాలిటీల అభివృద్ధి కుంటుపడిందని విమర్శ



- ప్రజాధనాన్ని దోచుకోవడం, మజ్లిస్ ఓట్లపైనే వారి దృష్టి అని వ్యాఖ్య
- వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితిలో పట్టణాలున్నాయని ఆవేదన
- ప్రధాని మోదీ నాయకత్వానికి మద్దతుగా బీజేపీని ఆశీర్వదించాలని పిలుపు

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటరు మహాశయులకు మిగతా.. 2లో

## రాష్ట్ర హక్కుల కోసం ప్రత్యక్ష పోరాటం చేస్తాం
ఎపెక్స్ కౌన్సిల్ సమావేశానికి సీఎం ఎందుకు డిమాండ్ చేయరు?



- కృష్ణా జలాల్లో 664 టీఎంసీలను ఏపీ తీసుకుపోయింది
- తెలంగాణ అవసరాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా
- కృష్ణా జలాల హక్కుల కోసం భారాస ప్రత్యక్ష పోరాటానికి దిగుతుంది మిగతా.. 2లో

## దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారు

- భారత్‌ను అమెరికాకు అమ్మేశారు
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- ఆర్థిక మంత్రి నవ్వుతూ ఉంటారు.. మన డేటాతో ఏం చేశారని లోక్‌సభలో ప్రశ్న
- ఈ ఒప్పందంతో దేశ టెక్స్‌టైల్ పరిశ్రమ, రైతులు నాశనమవుతారని ఆరోపణ
- ఇంధన స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు తాకట్టు పెట్టారని ధ్వజం



ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, మిగతా.. 2లో

## వైఎస్సార్‌సీపీ నిరసనలతో
# దద్దరిల్లిన సభ

- కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోంది
- ప్లకార్డులు పట్టుకుని వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్
- ప్రజల తరఫున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని
- తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారం, సభ్యుల హక్కులను కాపాడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్



విజయవాడ: ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే, గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం మిగతా.. 2లో



## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి
### మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన

- చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
- వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
- హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

అమరావతి: వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా మిగతా.. 2లో

## 'సర్వం ఏఐ'.. ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ



- దేశాల మధ్య శక్తి పోరాటంగా మారిన ఏఐ
- డిజిటల్ ప్రపంచంపై ఆధిపత్యం కోసం పోటీ
- 'సర్వం ఏఐ'ని రూపొందిస్తున్న భారత్

## జనగణమన కంటే ముందు తప్పనిసరి
'వందేమాతరం'పై కేంద్రం కీలక నిర్ణయం



- కొత్త నిబంధనలు విడుదల చేసిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ
- ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరి

## మరో 15 ఏళ్లు మనం
# ఇలాగే బలంగా నిలబడాలి
### ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం



- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం



అమరావతి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా మిగతా.. 2లో

## ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్



- అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- 7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశం
- స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి ఆదేశాలు

## భారత మ్యాప్‌పై యూ-టర్న్...
## వివాదాస్పద పోస్ట్‌ను తొలగించిన అమెరికా




- పీవోకే, అక్సాయి చిన్‌లతో కూడిన భారత మ్యాప్‌ను పోస్ట్ చేసిన అమెరికా
- భారత్‌తో వాణిజ్య ఒప్పందం ప్రకటనలో ఈ మ్యాప్‌ను జత చేసిన యూఎస్టీఆర్

## భారత మ్యాప్‌పై యూ-టర్న్...
## వివాదాస్పద పోస్ట్‌ను తొలగించిన అమెరికా

అమెరికా: భారత్‌కు సంబంధించిన ఓ వివాదాస్పద సోషల్ మీడియా పోస్ట్‌ను యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం తన అధికారిక ఎక్స్ ఖాతా నుంచి తొలగించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), అక్సాయ్ చిన్‌లను భారత్‌లో అంతర్భాగంగా చూపుతూ ప్రచురించిన మ్యాప్‌తో కూడిన ఈ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం కావడంతో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. గత వారం, భారత్-అమెరికా మధ్య కుదిరిన ఓ తాత్కాలిక వాణిజ్య ఒప్పందం గురించి ప్రకటిస్తూ యూఎస్టీఆర్ ఈ పోస్ట్ చేసింది. అయితే, ఈ ప్రకటనకు జత చేసిన మ్యాప్‌లో పూర్తి జమ్మూకశ్మీర్‌ను (పీవోకే, అక్సాయ్ చిన్‌లతో సహా) భారత్‌లో చూపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా వివాదాస్పద ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించే అమెరికా ప్రభుత్వ వైఖరికి ఇది భిన్నంగా ఉండటంతో, దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇది పొరపాటున జరిగిందా? లేక కశ్మీర్‌పై అమెరికా విధానంలో మార్పు వచ్చిందా? అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో, ఎలాంటి అధికారిక ప్రకటన చేయకుండా యూఎస్టీఆర్ సైలెంట్‌గా ఆ పోస్ట్‌ను తమ ఖాతా నుంచి తొలగించింది. పీవోకే, అక్సాయ్ చిన్ సహా పూర్తి జమ్మూకశ్మీర్, లడఖ్ తమ అంతర్భాగమని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈ పోస్ట్ తొలగింపుపై యూఎస్టీఆర్ కార్యాలయం ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

అమరావతి: ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయంలో నిన్న రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఆర్టీసీ, రవాణా శాఖలపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మంత్రికి వివరాలు వెల్లడించారు. 2025-26 డీపీసీ కింద అర్హులైన ఉద్యోగుల ఎంప్యానెల్‌ను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీలో 44,131 మంది ఉద్యోగులు ఉన్నారని, వచ్చే మూడేళ్లలో 6,891 మంది పదవీ విరమణ చేయనున్నట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన 682 మంది ఉద్యోగుల్లో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మరో 646 మందికి ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో తిరిగే బస్సులకు సంబంధించిన అఖిలభారత టూరిస్ట్ పర్మిట్ పన్నులపై ట్రావెల్ బస్సుల సంఘాలతో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పన్ను తగ్గిస్తే ఆయా బస్సులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ అవుతాయని రవాణా అధికారులు మంత్రికి వివరించారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల కోసం జారీ చేసే స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్‌టీ) ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నందున, అందుకు సంబంధించిన ఆర్‌ఎఫ్‌పీ (ఆర్‌ఎఫ్‌పీ)ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రవాణా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వం ఏఐ'.. ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ

ఢిల్లీ: కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు... ఇది దేశాల మధ్య శక్తి పోరాటంగా మారింది. ఎవరు అత్యాధునిక ఏఐ వ్యవస్థలను తయారు చేస్తారు? ఎవరి నియంత్రణలో భవిష్యత్ డిజిటల్ ప్రపంచం ఉంటుంది? అన్న ప్రశ్నల చుట్టూ ప్రపంచ శక్తులు పోటీ పడుతున్నాయి. అమెరికా, చైనా, యూరప్, భారత్... ఈ నాలుగు శక్తులు నాలుగు విధానాలతో ముందుకు సాగుతున్నాయి. తాజాగా 'సర్వం ఏఐ' మోడల్ తో భారత్ కూడా ఈ పోటీలో తనదైన పంథాను ఎంచుకుంది. భారత్ ఇప్పుడే పూర్తి స్థాయి ఏఐ శక్తిగా ఎదగకపోయినా, వేగంగా ముందుకు సాగుతోంది. స్టాన్‌ఫర్డ్ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ ర్యాంకింగ్స్ ప్రకారం అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. ఏఐని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, భారతీయ భాషలకు ప్రాధాన్యతనివ్వడం, సామాజిక సమస్యలకు పరిష్కారాలు, 22 షెడ్యూల్ భాషలకు మద్దతు, విదేశీ ఏఐపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, 'బుల్ బుల్ వీక' వంటి భాషా మోడళ్లను అభివృద్ధి పరచడం వంటి లక్ష్యలతో భారత్ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే 'సర్వం ఏఐ' ప్రారంభమయింది. భారతీయ అవసరాలకు పూర్తిగా సరిపోయే ఏఐగా ఇది రూపొందుతోంది.

## జనగణమన కంటే ముందు తప్పనిసరి

ఢిల్లీ: 'వందేమాతరం' గీతాన్ని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ బుధవారం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. 'జనగణమన' వంటి జాతీయ గీతాల కంటే ముందు దీనిని కచ్చితంగా ఆలపించాలని ఈ నిబంధనలలో పేర్కొంది. వందేమాతర గీతం ఆలపించినప్పుడు అందరూ నిలబడాలని పేర్కొంది. అన్ని పురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని ఈ నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. తాజాగా విడుదల చేసిన నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించనున్నట్లు స్పష్టం చేసింది. సినిమా హాల్స్ వంటి ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసింది. ఈ సందర్భాల్లో నిలబడటాన్ని తప్పనిసరి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ కొత్త నిబంధనలను విడుదల చేసింది. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది. స్వాతంత్ర్య పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది.

## కొడంగల్ లో ఓటేసిన సీఎం..
### మధిరలో డిప్యూటీ సీఎం

హైదరాబాద్: తెలంగాణలోని 116 మున్సిపాలిటీలలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కొనసాగుతోంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. కాసేపట్లో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకుని ఢిల్లీకి వెళతారని సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లోని ఎస్సార్ హై స్కూల్ కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్.

## రాష్ట్ర హక్కుల కోసం ప్రత్యక్ష పోరాటం చేస్తాం

హైదరాబాద్: కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకుపోతుంటే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు డిమాండ్ చేయడం లేదని భారాస శాసనసభా పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ అవసరాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని నిలదీశారు. కృష్ణా జలాల హక్కుల కోసం భారాస ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని వెల్లడించారు. అవసరమైతే కేఆర్ఎంబీని ముట్టడిస్తామని, పార్లమెంట్‌లో ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పార్టీ శాసనమండలి పక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "కృష్ణా జలాల్లో 664 టీఎంసీలను(80శాతం) ఏపీ వాడుకుంది. ఇదే విషయాన్ని జనవరి 28న కేఆర్ఎంబీకి అప్పటి నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ రాశారు. అదే నెల 31న ఆయన రిటైరవగా ఈ పోస్టును ఖాళీగా ఎందుకు పెట్టారు? ఈ రోజు(మంగళవారం) కూడా ఏపీ ఒకటిన్నర టీఎంసీల నీటిని తరలించుకుపోయింది. ఈఎన్సీ లేఖ ప్రకారం కోటాకు మించి అదనంగా 16 టీఎంసీలను ఏపీ తీసుకెళ్లింది. ఈ నెల 6న ఏపీకి కేఆర్ఎంబీ.. ఇప్పటి వరకు 555 టీఎంసీల నీటిని తరలించారని, వాడకాన్ని ఆపాలని లేఖ రాసింది. కేంద్రంలో.. మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ వ్యవహారంలో ఏం చేస్తున్నారు? కాంగ్రెస్, భాజపాలు తెలంగాణ నీటి హక్కును ఏపీకి దోచిపెడుతున్నాయి. ఏపీకి నీటి మళ్లింపులను ఆపి శ్రీశైలం, సాగర్‌కు భవిష్యత్తు అవసరాల కోసం రాష్ట్ర వాటాను తరలించాలి. భారాస ప్రభుత్వం కృష్ణానదిపై 19 చోట్ల టెలిమెట్రీలను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటీ పెట్టలేదు. ఇందుకోసం ఇచ్చిన రూ.4 కోట్లను బోర్డు వాడుకున్నా సీఎం నోరు విప్పడం లేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజి తరువాయి

11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు. అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేదే ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

మొదటి పేజి తరువాయి

ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

### కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారు

మొదటి పేజి తరువాయి

'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు. అంతేకాకుండా, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

# వైఎస్సార్‌సీపీ నిరసనలతో దద్దరిల్లిన సభ

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నిస్తూ.. ప్రతిపక్ష నేతలు, వారి ఇళ్లపై జరుగుతున్న దాడులను సభ వేదికగా ఖండించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కూటమి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ వద్ద నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తామనే కారణంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల తరపున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనన్నారు. ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తోందని.. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కచ్చితంగా గళం వినిపిస్తామన్నారు. అనంతరం, సభలో గవర్నర్ ప్రసంగంపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్ధాలేనని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్‌తో కూడా అబద్ధాలు చెప్పించడం బాధాకరమని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతి భద్రతలపై నిలదీయనివ్వరు.. అంటూ నినాదాలు చేశారు. తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారం, సభ్యుల హక్కులను కాపాడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ ను గవర్నర్ చదువుతున్నారు. తన ప్రసంగంలో చదువుతున్నది వాస్తవమా కాదా అని కూడా గవర్నర్ చూడటం లేదు. 3.2 లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరికిచ్చారు? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

### ప్లకార్డులతో జగన్ నిరసన

ఏపీలో అశాంతి, అశ్లీల నృత్యాల పాలన సాగుతోందని.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి లేదన్నారు. మహిళా సాధికారత కొరవడింది.. రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పాలనా వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఉద్యోగులపై ఈ ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వం తెచ్చే ఒత్తిడితో ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించకుండా వేధిస్తోంది. వాలంటీర్లకు హామీలిచ్చి ఈరోజు రోడ్డున పడేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటతప్పారు. ఉద్యోగాలిస్తామని మాయమాటలు చెప్పి యువతను మోసం చేశారు. దేశంలోనే గవర్నెన్స్‌లో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇవన్నీ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చేర్చలేదని నిలదీశారు. అనంతరం, సభను వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

# మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ విభజన

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) పేరుతో రెండు కొత్త సంస్థలను ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నగర జనాభా, విస్తీర్ణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 3(1) ప్రకారం ఈ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు.

కొత్త కమిషనర్లు, జోన్ల కేటాయింపు

ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఆర్.వి. కర్ణన్‌ను అదే పదవిలో కొనసాగించింది. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లుగా పనిచేస్తున్న జి. సృజనను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, టి. వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం జయేష్ రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది. కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ల పరిధిని జోన్ల వారీగా స్పష్టంగా నిర్వచించారు.

జీహెచ్ఎంసీ: శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు.

సైబరాబాద్ కార్పొరేషన్: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు.

మల్కాజ్‌గిరి కార్పొరేషన్: మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్లు.

విభజన నేపథ్యం

గత ఏడాది డిసెంబర్‌లో 27 చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో దాని పరిధి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఈ నేపథ్యంలో వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు, సర్కిళ్ల సంఖ్యను 30 నుంచి 60కి పెంచుతూ డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారు. పెరిగిన పరిధికి అనుగుణంగా పాలనను సులభతరం చేసేందుకే తాజాగా ఈ మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం 60 సర్కిళ్లలో జీహెచ్ఎంసీకి 30, సైబరాబాద్‌కు 16, మల్కాజ్‌గిరికి 14 సర్కిళ్లను కేటాయించారు. ఈ విభజనతో మూడు కార్పొరేషన్లు ప్రత్యేక చట్టబద్ధ సంస్థలుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కాగా, సైబరాబాద్ నూతన కమిషనర్‌గా జి. సృజన ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావడంతో పాటు, స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

### ఓటరు మహాశయులకు నమస్కారం
# కిషన్ రెడ్డి ఎలక్షన్ ట్వీట్

మొదటి పేజి తరువాయి

ఓటరు మహాశయులకు నమస్కారం అంటూ ఎక్స్ వేదికగా ఓటర్లను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. గత 12 ఏళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం పట్టణాలు కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితికి చేరుకున్నాయని, ప్రజలు నిత్యం ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, మజ్లిస్-మైనార్టీ ఓట్లపై దృష్టి పెట్టడం తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఏమాత్రం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని, మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు.

### 20 నెలల పాలన.. 60 విజయాలు..
# ప్రజలకు వివరించండి
## కూటమి నేతలకు
## జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం. 2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు. 3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం. 4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ. 5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం. 6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం. 7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు. 8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి. 9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి. 10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు. 11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్. 12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం. 13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం. 14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం. 15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం. 16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం. 17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు. 18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. 19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు. 20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు. 21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు. 22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు. 23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు. 24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు. 25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు. 26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం. 27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన. 28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు. 29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం. 30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు. 31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం. 32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం. 33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన. 34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం. 35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక. 36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు. 37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు. 38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్. 39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్. 40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు. 41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ. 42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం. 43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం. 44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం. 45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం. 46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు. 47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు. 48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ. 49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ. 50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం. 51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు. 52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు. 53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు. 54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం. 55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం. 56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు. 57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ. 58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు. 59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు. 60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# బోయవాడ ఆదర్శ పోలింగ్ కేంద్రాలను పర్యవేశించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11 .(లోకల్ గైడ్ )నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ సాగుతుంది. నల్లగొండ పట్టణం బోయవాడ లోని ఆదర్శ పోలింగ్ కేంద్రం ను పర్యవేక్షించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పర్యవేక్షించినారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయా సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు లో ఉంది.పోలింగ్ కేంద్రాల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు అన్నారు .పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అన్నారు.సమస్యాత్మక



పోలింగ్ కేంద్రాలలో వద్ద రిజర్వ్ పోలీస్, సివిల్ పోలీసులు, స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రత్యేక దళాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్, డ్రోన్ కెమెరాలు,వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది అన్నారు .ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతుంది అన్నారు.ఓటర్లను ప్రభావితం లేదా బెదిరింపులకు గురి చేస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# నల్లగొండ పబ్లిక్ స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11. (లోకల్ గైడ్)నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా 33వ డివిజన్‌లోని నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతి పౌరుడు తప్పనిసరిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## చిట్యాల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు.

### ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని ప్రార్థించిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11. (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకోవడానికి నల్లగొండకు బయలుదేరారు.హైదరాబాద్ నుండి నల్లగొండకు వెళ్తూ మార్గమధ్యంలోని చిట్యాల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.నేడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఓటు విలువైనదని ఆయన పేర్కొన్నారు.

# అందుబాటులో లేని సిబ్బంది....

## అవస్థలు పడుతున్న ఓటర్లు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లో అందుబాటులో లేని సిబ్బంది.వికలాంగులు వృద్ధులు ఓట్లు వేయడానికి వెళుతున్న క్రమంలో వారికి చేతన అందించి ఓటు వేసేందుకు సహకరించాల్సిన సిబ్బంది లేకపోవడంతో వికలాంగులు వృద్ధులు పలువురు మహిళలు అనేక అవస్థలు పడుతున్నారు.ఈ విషయమై ఎవరైనా స్వచ్ఛందంగా వారికి సేవలు అందించడానికి ముందుకు వస్తుంటే కొంతమంది పోలింగ్ బూత్ లోని ఏజెంట్లు గొడవలకు దిగుతున్నారు.అధికారుల ముందు చూపు లేకపోవడంతోనే 27,28,29,30,31,32 పోలింగ్ స్టేషన్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా 28వ బూత్ లో స్వతంత్ర అభ్యర్థికి సంబంధించిన ఏజెంట్లు నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ముళ్లపాటి విజయలక్ష్మి ఎన్నికల సరళిని పరిశీలించిన..

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ



వైరా:లోకల్ గైడ్:వైరా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు ఓటింగ్ సరళిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా జనార్ధన్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాజీ ముళ్లపాటి సీతారాములు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఈనెల 13న రవాణా శాఖ సేవలు బంద్..

## వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి..

## జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్



ఖమ్మం:లోకల్ గైడ్:ఈనెల 13న, రవాణా శాఖ సిబ్బంది వాహన్ పోర్టల్ పైశిక్షణ కొరకు నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా ఖమ్మం రవాణా శాఖ సిబ్బందిని, వైరా ఆర్టీఏ కార్యాలయంలో ఈ నెల 13న ఎటువంటి సేవలు అందుబాటులో ఉండవు,ఖమ్మం, సత్తుపల్లి ఆర్టిఏ కార్యాలయంలో పాక్షికంగా సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు,కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకునే వినియోగదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

# ప్రజాపాలనలో పేదోలందరికీ సంక్షేమ పథకాలు

## నల్లగొండను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా.

## ప్రతి డివిజన్ లో ప్రజా దర్బార్.

## 24 గంటలు తాగునీరు అందిస్తా.

## రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11. (లోకల్ గైడ్).కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని 33వ డివిజన్ మీర్ బాగ్ కాలనీ నల్లగొండ పబ్లిక్ స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పేదల సంక్షేమం గురించి పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న వ్యక్తి ఎంజి యూనివర్సిటీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన భవనాలకు 200 కోట్లు కేటాయించడంతో పాటు, ఇటీవల నూతనంగా ఫార్మసీ కోర్సులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని స్పష్టం చేశారు.నల్లగొండలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. పేదలకు ఏ సమస్య వచ్చినా వారికి ఎల్లవేళలా అండగా ఉంటారని, నేను బతికున్నంత కాలం పేద ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానని పేర్కొన్నారు.మేయర్ ఎన్నిక పూర్తి అయిన తర్వాత ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహించి కార్పొరేటర్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 100 ఎకరాల భూమిని సేకరించి దేవరకొండ రోడ్ లో 4000, నార్కట్పల్లి రోడ్ లో 4,000 ఇందిరమ్మ ఇండ్లను 75 గజాలలో కట్టించి పేదలకు అందజేస్తామని తెలిపారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు పేదోళ్లకు సంబంధించిన ఎన్నికలని తెలిపారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అన్ని డివిజన్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలిస్తే ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవన్నారు .త్వరలోనే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలను మోడల్ కాలేజీ గా మారుస్తామని తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో 600 కోట్ల పనులకు సంబంధించి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాలనీలో ఉన్న ప్రతి పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.జిల్లా గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రూ. 10 కోట్లతో అధునాతన షాదీ ఖానా నిర్మిస్తామని అన్నారు.పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా 12 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని తెలిపారు.దీంతో త్వరలో అన్ని కాలనీలకు 24 గంటల తాగనీరు అందుతుందని అన్నారు.కార్పోరేషన్ లలో కాంగ్రెస్ పార్టీదే విజయం: మంత్రి కోమటిరెడ్డి.రాష్ట్రంలో జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తామని ఈ సందర్భంగా మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో అన్నింటిలో గెలుపొందుతామని, 116 మున్సిపాలిటీలలో 110 స్థానాలలో విజయం సాధిస్తామని తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తు నిర్ణయించేది ఓటేనని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అర్బన్ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గుతుందని, 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 33 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి రేగట్టే అండాలు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్). మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు, జిల్లాలోని 6 మున్సిపల్టీలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఓటర్లకు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ సరళిని పరిశీలించారు. అన్ని గదుల నుండి వెబ్ క్యాస్టింగ్ ఉండేలా చూడాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రథమ అందించేందుకు మెడికల్ టీంలు గేట్ సమీపంలో ఏర్పాటు చేయాలని, దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం సమీపంలో వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతించకూడదని, ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించిన వెంటనే లోపలికి అనుమతించాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం బోయవాడ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. సౌకర్యాలు, ఇబ్బందులపై ఆరా తీశారు.అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 7గంటల నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లలో నిలుచున్నారని, పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు అవగాహన కల్పించడం వల్ల ఈ విడత ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేందుకు అవకాశం ఉందన్నారు .ఓటర్లకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని ,మహిళ ,పురుష ఓటర్లకు వేరువేరుగా క్యూలైన్ల ఏర్పాటు , తాగునీరు, టెంట్,కుర్చీలు, దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్లు, హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామని , ప్రత్యేకించి వార్డ్ ఆఫీసర్లను కూడా నియమించామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారని, ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యలపై కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ సిబ్బంది సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా



**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ , దేవరకొండ, నందికొండ ,**

హలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాదిరణ పరిశీలకులు జి. రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.కాగా ఉదయం 9 గంటలకు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు కలుపుకొని 11.20 శాతం ఓట్లు పోలయ్యాయి.

## మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరా డైరీ పోలింగ్

### కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు .



మధిర:లోకల్ గైడ్:ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రగతి జూనియర్ కళాశాలలో ఓటు నియోగించుకున్న నల్లగొండ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి బుర్రి దంపతులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11. (లోకల్ గైడ్)నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో 132 బూత్ లో బుధవారం వారు ఓటు వేశారు

## ఓటు వృథా చేయొద్దు ఓటు మన హక్కు షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటర్లకు పిలుపు

### లోకల్ గైడ్ తెలంగాణ మేనేజర్ పట్నం ప్రతాప్ శ్రీనివాస్ సూచన



లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా :షాద్‌నగర్: షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని లోకల్ గైడ్ తెలంగాణ మేనేజర్ పట్నం ప్రతాప్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఓటు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, దాన్ని వృథా చేయకుండా బాధ్యతతో వినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఒక్కటే సాధారణ పౌరుడికి ఉన్న శక్తివంతమైన ఆయుధమని ఆయన పేర్కొన్నారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేయడం భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు, యువత, మహిళలు సహా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధ్యతాయుతమైన ఓటింగ్ ద్వారానే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# ఓటమి భయంతోనే బెదిరింపు రాజకీయాలు ప్రోత్సహిస్తున్న సీఎం రేవంత్

## మహదేవప్ప కుటుంబానికి 10 లక్షల సహాయం అందించిన కేంద్ర మంత్రి

## బెదిరింపు రాజకీయాలు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 11(లోకల్ గైడ్).: రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి భయంతోనే బెదిరింపు రాజకీయాలు చేస్తున్నాదని,వాటిని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి అన్నారు.నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 6 వ వార్డు బి జెపి అభ్యర్థి ఎరుకల మహదే వప్ప మంగళవారం తెల్లవారు జామున ఫ్యాన్ కు ఉరి వేసు కుని మృతి చెందడం దురదృష్ట కారణమని ఆయనది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని అన్నారు. ఈ విషయం పార్లమెంట్ లో ప్రస్తావించడంతో చలించిన ప్రధాని నరేంద్రమోడీ ఆకుటుంబానికి దైర్యం చెప్పండని తనను,ఎంపి.డి కే.అరుణను పంపించారని తెలిపారు.ఆకుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇస్తు మహదేవ్ కుటుంబ సభ్యులను పరమార్శించి బుధవారం ఉదయం భార్య సత్యమ్మకు 10 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య దురదృష్టకరమని అన్నారు. సీఎం.రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు,దౌర్జన్యాలు శృతిమించిపోయాయని అన్నారు.ఓటమి భయంతో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను బెదిరించడం,కిడ్నాప్ చేయ డం సర్వ సాధారణం అయిం దన్నారు.అందులో భాగంగానే రేపు పోలింగ్ అనగా హుషా రుగా ప్రచారం చేసి గెలుపుపై ధీమాగా ఉన్న మహదేవప్ప ఆత్మహత్యకు అధికార పార్టీ వేధింపులే కారణమని అన్నారు.ఆయనది ఆత్మహ త్య కాదని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని మండిప డ్డారు.దీనికి సి.ఏం.రేవంత్ రెడ్డి ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పోలీసుల తీరు ఏమి బాగాలేదని అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని విమర్శించారు.మహదేవప్ప మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహ దేవప్ప మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించా రు.ఆకుటుంబానికి అండగా బిజెపి నిలబడుతుందని తెలిపారు.

# ఎలక్షన్ సరళి, బందోబస్తు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 11(లోకల్ గైడ్).నారాయణపేట జిల్లా పరిధి లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు నారాయణపేట, మక్తల్, కోస్గి , మద్దూర్ నాల్గు మున్సిపాలి టీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నా యని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. బుధవారం రోజు మక్తల్ లోని జడ్.పి.హె చ్.ఎస్ స్కూల్లో, గార్ల పల్లి లో నారాయణపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గర్ల్స్ హై స్కూల్లో నీ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్ని కల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా పరిశీలించారు.ఎన్నికల ప్రక్రి యలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతా వరణం మున్సిపల్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలా గే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీసూచించారు. మున్సిపల్ ఎన్నికలు సెన్సి టివ్, హైపర్ సెన్సిటివ్ పోలిం గ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్త య్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతిభద్రతలను కాపా డడంలో ప్రతి పోలీసు సిబ్బం ది బాధ్యతగా ఉండాలని తెలి పారు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.ఎస్పీ తో పాటు డీఎస్పీ మహేష్, సీఐ లు శివశంకర్, రవి బాబు, రామ్ లాల్, ఎస్ఐ లు నరేష్, వెంకటేశ్వర్లు, భాగ్య లక్ష్మి రెడ్డి, బిజూ శ్రీనివాసులు తదిత రులు పాల్గొన్నారు.

# ఓటు వేసి వచ్చేలోపు ఇల్లు గుల్ల 2లక్షల నగదు 2 తులాల బంగారం దోపిడి



నారాయణపేట ఫిబ్రవరి 11(లోకల్ గైడ్).నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో బుధవారం ఇంటి సభ్యులు ఓటు వేసి వచ్చేలోపు ఇంటి తాళం విరగ్గొట్టి పట్టపగలు దొంగలు 2లక్షల నగదు 2 తులాల బంగారం దోచుకుపోయారు.మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డులో శబరి కాలనీలో విజయాభాస్కర్ రెడ్డి దంపతులు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయడానికి వెళ్లారు.విజయభాస్కర్ రెడ్డి స్థానిక బజాజ్ షో రూంలో సేల్స్ మెన్ గా పనిచేస్తూ రెండు రోజుల కలెక్షన్ 2 లక్షల నగదు బీరువాలలో ఉంచి వాటితో పాటు చెవి పోగులు,కమ్మలు,ఉంగరం నగలు బీరువాలో ఉంచి బీరువా కు,ఇంటికి తాళంవేసి ఓటు వేయడానికి వెళ్లారు.ఓటు వేసి రాగా ఇంటికి వేసిన తాళం కనిపించక పోవడంతో లోపల బీరువా తెరిచి 2 లక్షల నగదు 2తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లి బట్టలు చిందర వందరగా పడేశారని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# విద్యుత్ షాక్ తో మహిళా మృతి



నారాయణపేట ఫిబ్రవరి 11(లోకల్ గైడ్).:నారాయణపేట మండలం బోయిన్పల్లి తండాలో బుధవారం గిరిజన మహిళా చంద్రమ్మ విద్యుత్ షాక్ తో ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది.తన సొంత ఇల్లు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సమయంలో ఇంటి గోడలకు నీరు పట్టే సమ యంలో విద్యుత్ షాక్ తగిలింది. ఇంట్లో కరెంట్ స్విచ్ ఆన్ చేయడానికి



వెళ్లగా అక్కడ ఇనుపరేకుల ఉండడంతో కరెంటు వైరును ఎలుక కట్ చేయడం వల్ల. కరెంటు షాక్ తగిలి మరణించిందని గ్రామస్తులు తెలిపారు గ్రామ పంచాయతీ కార్యదర్శి,విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ లక్ష్మన్ నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చేస్తామని భరోసా కల్పిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతు రాలికి కుటుంబనికి ఎలాంటి భూమి లేదనీ ముగ్గురు పిల్లలు ఉన్నారనీ వారినీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# మక్తల్ లో ఓటు వేసిన మంత్రి శ్రీహరి



నారాయణపేట ఫిబ్రవరి 11(లోకల్ గైడ్).:మక్తల్ లో బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టణంలో 7 వ వార్డు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పోలింగ్ బూత్ లో రాష్ట్ర క్రీడా, యువ జన సర్వీసుల,పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యుల తో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకొన్నారు.మంత్రి తో పాటి సతీమణి లలిత,కుమారులు అచ్యుత్ రామ్,అమిత్ రాజ్ లు ఓటు హక్కు వినియోగించు కొన్నారు.

# అంగరంగ వైభవముగా వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూము

## హైదరాబాద్, సోమాజిగూడలో

## సినీతార కాజల్ ఆగర్వాల్ చేతులమీదగా ప్రారంభం





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)సోమాజిగూడలోవైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమును,సినీతార కాజల్ ఆగర్వాల్ చేతులమీదగా ప్రారంభించడం జరిగింది. మొదటి కొనుగోలును గౌరవనీయులు శ్రీ జామి భోజరాజు చేసారు. వైశ్యరాజు జ్యూయలర్స్ మేనెజింగ్ డైరక్టర్ శ్రీ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ, మా ప్రయాణం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభం అయి, నేడు 16వ బ్రాంచిగా హైదరాబాద్, సోమాజిగూడ లో ప్రారంభం అయినందుకు చాలా సంతోషంగా ఉంది. విన్నూతమైన కలక్షనులతో ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22కే టి బంగారు ఆభరణాలు పై ప్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. వి వి ఎస్.క్లారిటీ ఈఎఫ్ కలర్ ఐ జి ఐ,× సర్టిఫైడ్ డైమండ్ క్యారెట్స్ రూ 49,500/- 2 . తరుగు లేదు, మజూరి లేదు, జి ఎస్ టి ని కూడా మీ తరుపున మీమే చెల్లిస్తాము. అదనముగా కేజీ వెండి వస్తువుల కొనుగోలు పై కేజి కి 15,000/- వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే! ప్రతి ఒక్కరూ షోరూముకి విచ్చేసి, మా ప్రత్యేకమైన డిజైనరీ కలక్షనులు ఎంపిక చేసుకొని, ఈ ఆఫర్ ని వినియోగించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమములో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్- శ్రీ వైశ్యరాజు ఫల్గుణరాజు సంస్థ డైరక్టర్లు వైశ్యరాజు నరేష్ వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు

# ఎస్ఎఫ్ఐ పదవ తరగతి టాలెంట్ టెస్ట్



( ఖమ్మం : లోకల్ గైడ్ ) ప్రముఖ వైద్యురాలు యార్లగడ్డ రజిత గత 40 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్



రాజేంద్రప్రసాద్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ వైద్యురాలు యార్లగడ్డ రజిత పేపర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రజిత మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు పరీక్షల పైన ఉన్నటువంటి భయాన్ని పోగొట్టే దానికోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధో శక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవ్వాలని తెలిపారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడం విద్యార్థులకు ఉపయోగమని అన్నారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం వారి సమస్యలపై పోరాడమే కాకుండా గత 40 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అదే రీతిలో ఈరోజు పట్టణ మండల స్థాయి టాలెంట్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులకు ఈ టెస్ట్ ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత జిల్లా సహాయ కార్యదర్శి సాత్విక జిల్లా కమిటీ సభ్యురాలు సింధు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్ నాయకులు లోకేష్, రమణ,లోహిత్ కుమార్, సాయి,గోపి, హారిక, అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీల ఎన్నికల పక్రియ



(ఖమ్మం :లోకల్ గైడ్)పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలో



కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

## సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి..వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సాహిత్యమే సమాజానికి చైతన్య స్ఫూర్తి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఆధ్వర్యంలో చందానగర్‌లోని సరస్వతి విద్యా మందిర్‌లో నిర్వహించిన శేరసం ద్వితీయ వార్షికోత్సవం, కవి సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ్ వంటి మహానుభావులు నేటి కవులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆస్తులు కూడబెట్టినా రాని మానసిక ప్రశాంతత మంచి సాహిత్య గ్రంథ పఠనం ద్వారా సిద్ధిస్తుందని, తెలియని విషయాలను అక్షరం నేర్పిస్తుందని అన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో కవుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి, రామకృష్ణ చంద్రమౌళి, అంజని కుమారి, టి. రామస్వామి యాదవ్ ప్రసంగించి కవులు అనాధికార శాసనకర్తలని పేర్కొన్నారు. ఇస్లామిక్ సాహితీ వేదిక ఆధ్వర్యంలో అబ్దుల్ రషీద్ సంకలనకర్తగా ప్రచురించిన కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణరావు సమన్వయ కర్తగా వ్యవహరించగా, శేరసం ఉపాధ్యక్షులు జేవీ కుమార్ చేపూరి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బాబు అరవా, భీమా శ్రీనివాస రావు, విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రావులు కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సునీతా రెడ్డి, మిరియాల ప్రీతం, కట్ల చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, శేరసం కవులు డాక్టర్ రమ్య స్వరూప్, కొలచన విజయ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట కలెక్టర్ వాహన డ్రైవర్ ఆత్మహత్య



నారాయణపేట ఫిబ్రవరి (11లోకల్ గైడ్ ): నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వాహన డ్రైవర్ సుదర్శన్ ఆత్మహత్య చేసుకున్నాడు.జిల్లా కేంద్రం లోని పళ్ళ ప్రాంతానికి చెందిన సుదర్శన్ బుధవారం మధ్యాహ్నం 12 ఒంటిగంట మధ్యలో తన ఇంట్లో ఆత్మహత్య చేసుకోకొన్నారు. సుదర్శన్ నారాయణపేట జిల్లా కలెక్టర్ వాహన డ్రైవర్ గా పని చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని 5డివిజన్లలో సిఐటి యూ ఆధ్వర్యంలో జీపుజాత ప్రారంభం.

**కాటేదాన్ చౌరస్తా లో జెండా ఊపి జీపు జాతను ప్రారంభించిన సిఐటియూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్.**



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 11, (లోకల్ గైడ్ ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వల్ల 40 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడేలా చట్టాలు తీసుకురావడం ముమ్మాటికీ సరైంది కాదని సి ఐ టి యూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్, కార్యదర్శి ఎం. చంద్రమోహన్ అన్నారు. నేడు చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని జీపు జాతను కాటేదాన్ చౌరస్తా లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం -1926 ప్రకారం యూనియన్లు ఏర్పాటుతో కార్మికుల హక్కులు పొందారు, అయితే ఈ లేబర్ కోడ్ లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపేలా లేబర్ కోడ్ లను తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగ భద్రత పట్ల యజమానియాలకున్న అన్ని బాధ్యతలను తొలగించడం తో పాటు హార్ & ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మనెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారని ఆరోపించారు. కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేశారన్నారు. ఈ విధానం వలన పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. 100 మంది కార్మికుల పనిచేసే పరిశ్రమను యజమాన్యం ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని నిబంధనను ఎత్తి వేసి 300 లకు పెంచారన్నారు. మేడే స్ఫూర్తి తో పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని పోరాట స్ఫూర్తిని నేటి కార్మిక వర్గం తెలియకుండా చేసే ప్రయత్నాలకు పూనుకున్నారని మండి పడ్డారు. మన రాష్ట్రంతో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పని విధానం 10 గంటలకు స్పీడ్ ఓవర్ టైంను 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణ లు చేశారు. ఈ లేబర్ కోడ్ ను ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ మరియు ప్రసూతి ప్రయోజనాల వంటి అన్ని ప్రయోజనాలను కూడా మింగేశారని దుయ్య బట్టరు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల పని భద్రత ,పిఎఫ్, ఈఎస్ఐ , వెల్ఫర్ బోర్డులో పేర్కొన్న పథకాలు ఎలా లభిస్తాయని అంశంలో లేబర్ కోడ్స్ నిర్దిష్టమైన ప్రసవన లేదు అలాగే అంగన్వాడీ ,ఆశ ,మధ్యాహ్నం భోజనం, ఐకెపి, వి ఓఏ ,ఆర్ పి ,ఉపాధి హామీ నేషనల్ హెల్త్ కమిష లాంటి స్కీములతో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులు కూడా గుర్తించలేదన్నారు. 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు లో రాష్ట్రంలో అన్ని స్థాయిలలో నీ అన్ని కార్మిక సంఘాలు, వాటి అనుబంధ యూనియన్లు యావత కార్మిక లు భాగ్యసామ్యం కావాలని కేంద్ర ,రాష్ట్ర కార్మిక సంఘాలు మనం కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఆటో జాత కార్యక్రమం లో అత్తాపూర్ డివిజన్ కన్వీనర్ బచ్చలకూర స్వామి,సులేమాన్ నగర్ డివిజన్ కన్వీనర్ కాలే రాజు, రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, శాస్త్రి పురం డివిజన్ల కన్వీనర్ లు సుక్క మోహన్, వెంకటయ్య, భాస్కర్, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, పరిశ్రమల కార్మికులు, హమాలీ, జీ హెచ్ ఎం సి కార్మికులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ కాలనీలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

### -అధికారులకు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ధన్యవాదాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ లో గల నేతాజీనగర్ కాలనీలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలపై కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీనిపై స్పందించిన నల్లగండ్ల ఏఈ, గచ్చిబౌలి ఏడీఈ చర్యలు తీసుకుని పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. 100 కేవీఏ సామర్థ్యాన్ని 160 కేవీఏకు పెంచుతూ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను లైన్‌మన్ రమేష్, సిబ్బంది అమర్చారు. ఈ చర్యతో కాలనీలో లో వోల్టేజ్ సమస్య పూర్తిగా నివారించబడిందని తెలిపారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## మియాపూర్‌లో టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

### -గుర్తుతెలియని వాహనదారుడిపై కేసు నమోదు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్. స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3:00 గంటల సమయంలో మియాపూర్ నుంచి లింగంపల్లి వెళ్లే మార్గంలో అర్చనా ఆసుపత్రి ఎదురుగా ఒక గుర్తుతెలియని టిప్పర్ వాహనం సుమారు 45-50 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టిన ఘటన చోటు చేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని పీఆర్‌కే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న టిప్పర్ వాహనాన్ని గుర్తించి పట్టుకునేందుకు సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. రాత్రి వేళలలో వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, వేగ నియంత్రణ పాటించాలని పోలీసులు సూచించారు. మియాపూర్ నుండి లింగంపల్లి మార్గం నగరంలోని ప్రధాన రహదారులలో ఒకటి. తెల్లవారు జామున భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ఈ మార్గంలో వేగంగా నడిపే వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. సీసీటీవీ కెమెరాల సహాయంతో నిందిత వాహనాన్ని త్వరలో గుర్తించే అవకాశముంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాత్రి పహారా, ట్రాఫిక్ నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది అని స్థానికులు అంటున్నారు.

## ఆచూకీ దొరికింది.. అమ్మాయిలు క్షేమం

### -జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన తండ్రి మందలించాడనే కారణంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన అక్కాచెల్లెళ్లు (21), (14)ను జీడిమెట్ల పోలీసులు వేగవంతమైన చర్యలతో క్షేమంగా గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, నిన్న అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇద్దరు అమ్మాయిలు ఇంటి నుంచి కనిపించకుండా పోయారని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, ఆర్టీసీ బస్సుల సమాచారాన్ని పరిశీలిస్తూ గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తు నేపథ్యంలో విజయవాడ సమీప ప్రాంతంలో అమ్మాయిల ఆచూకీ లభించగా, పోలీసులు వారిని సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలను క్షేమంగా తిరిగి ఇంటికి చేర్చినందుకు జీడిమెట్ల పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల తక్షణ స్పందనతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభినందించారు.

## షాపులు, వ్యాపార సముదాయ యజమానులతో

### -కేపీహెచ్‌బీ పోలీసుల అవగాహన సదస్సు



కూకట్‌పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కుకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ (కేపీహెచ్‌బీ) పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్ లో షాపులు, వ్యాపార సముదాయాల యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారులు చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి షాపు, వ్యాపార సముదాయం తప్పనిసరిగా జీహెచ్‌ఎంసీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ నమోదు, లేబర్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ వంటి అవసరమైన అనుమతులు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలోనే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, సమయ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. దుకాణాల వద్ద అక్రమ కార్యకలాపాలు, జూదం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను కవర్ చేసేలా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వ్యాపార అవసరాల పేరుతో ఫుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించరాదని చెప్పారు. నిబంధనలు పాటించని షాపుల లైసెన్సుల రద్దుకు సంబంధిత శాఖలకు లేఖలు రాస్తామని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు, వ్యాపార సముదాయాల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంబాద్‌లో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందబాల కళ్యాణ మహోత్సవం

### ఫిబ్రవరి 15న ఘనంగా నిర్వహణ..ఆలయ చైర్మన్ పాండురంగ చారి



హన్వాడ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హన్వాడ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో 2026 ఫిబ్రవరి 15 న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందబాల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం హన్వాడ మండలం. చైర్మన్ పాండురంగా చారి తో పాటు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని విశ్వబ్రాహ్మణ కుల బంధువులందరికీ, సమస్త దైవారాధకులకు పేరుపేరునా ఆహ్వానం తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇబ్రహీంబాద్ గ్రామంలోని ఈ దేవస్థానం ఆలయ చైర్మన్ వి.పాండురంగా చారి ఆధ్వర్యంలో సుమారు 15 సంవత్సరాల క్రితం అందమైన ప్రకృతి ఒడిలో నిర్మించబడిన నిర్మాణం జరిగినప్పటి నుంచి ఆలయంలో నిత్య పూజా కార్యక్రమాలు, స్వామివారి ఆరాధన మహోత్సవాలు, వివిధ పండుగలు, అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. పాండురంగ చారి సేవా భావంతో ఆలయం ప్రాంతీయ భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ఈ కళ్యాణ మహోత్సవం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించడంతో పాటు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం హన్వాడ మండలం తరఫున కుల బంధువులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మనవి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సీపీ దిశానిర్దేశం

### -ఇస్నాపూర్‌లో డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రం తనిఖీ చేసిన సైబరాబాద్ సీపీ




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్, కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఆర్‌సీ పురం డివిజన్‌లో గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇస్నాపూర్‌లోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాన్ని సీపీ తనిఖీ చేసి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతా చర్యలను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు, పోలైన బ్యాలట్ బాక్సులు, ఈవీఎంలను సెక్టార్ మేజిస్ట్రేట్ స్వీకరించే వరకూ సిబ్బంది విధి స్థలాన్ని ఎట్టి పరిస్థితులలోని వదిలి వెళ్లకూడదని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో పురుషులు, మహిళల కోసం వేర్వేరు క్యూలను సక్రమంగా ఏర్పాటు చేసి, ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. అలాగే రూట్ మొబైల్ ఆఫీసర్, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూ ఆర్ టి), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ ఎస్ టి), స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని తెలిపారు. చట్టం, శాంతి భద్రతలకు సంబంధించిన ఏ పరిస్థితి ఏర్పడినా వెంటనే రూట్ మొబైల్ ఆఫీసర్‌కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాల్సిందిగా ఆదేశించారు. నిషేధాజ్ఞలు (సెక్షన్ 163)తో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్, డీసీపీ ఈఓడబ్ల్యూ ముత్యం రెడ్డి, డీసీపీ ఎస్‌ఓటీ శోభన్ కుమార్, అదనపు డీసీపీ ఎన్.ఉదయ్ రెడ్డి, ఆర్‌సీ పురం ఏసీపీ వై.శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడలో విజయవంతంగా 'మిషన్ నిరంతర్ మిలాప్' కార్యక్రమం

### -మాజీ సైనికుల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మెకానైజ్డ్ ఇన్ఫాంట్రీ రెజిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మిషన్ నిరంతర్ మిలాప్" కార్యక్రమం బుధవారం సోమాజిగూడలోని సైనిక్ ఆరంగహర్ కాంప్లెక్స్‌లో ఉన్న రీజనల్ సైనిక్ సంక్షేమ కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మాజీ సైనికులు, వీర నారీలు (యుద్ధ వితంతువులు), వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి మాట్లాడుతూ.."మిషన్ నిరంతర్ మిలాప్" కార్యక్రమం మాజీ సైనికులు, వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ మాజీ సైనికులతో ప్రత్యక్షంగా ముఖాముఖీ సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కార మార్గాలు సూచించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలోచన రూపకల్పన చేసిన లెఫ్టినెంట్ జనరల్ పి.ఎస్. శేఖావత్ (పివిఎస్‌ఎం, ఏవిఎస్‌ఎం, ఎస్‌ఎం), అలాగే 'నిరంతర మిలాప్ టీమ్' సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ పి.ఎస్.శేఖావత్ ఆధ్వర్యంలో మెకానైజ్డ్ ఇన్ఫెంట్రీ రెజిమెంట్ చేపట్టిన ఈ దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం ద్వారా మాజీ సైనికులు, వీర నారీలు, వారి కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ హోదాలలోని అధికారులు, సిబ్బంది పాల్గొని సమస్యలను విని సానుకూల సూచనలు అందించి వాటిని వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పేరు, పుట్టిన తేదీ మార్పులు (పెండింగ్ కేసులు సహా), సంక్షేమ పథకాలు, విధానాలపై మార్గదర్శనం, స్పర్శ్ సంబంధిత సమస్యలు, పిపిఓ నవీకరణలు, పెండింగ్ క్లెయిమ్స్ వంటి అనేక అంశాలను పరిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ సైనికులు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యులు "మిషన్ నిరంతర్ మిలాప్" టీమ్ చేసిన సేవలను అభినందిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.

## గీతం హ్యుమానిటీస్ డీన్ గా డాక్టర్ రతిన్ రాయ్

### -హృదయపూర్వకంగా స్వాగతించిన గీతం నాయకత్వం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జిఎస్ హెచ్ఎస్) డీన్ గా డాక్టర్ రతిన్ రాయ్ నియమితులయ్యారు. గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి)లో విశిష్ట ఫెలో అయిన డాక్టర్ రాయ్ ప్రపంచవ్యాప్తంగా గౌరవనీయమైన ఆర్థికవేత్త, పబ్లిక్ పాలసీ పండితుడే గాక విద్యా, పబ్లిక్ ఫైనాన్స్, అంతర్జాతీయ అభివృద్ధిలో అత్యుత్తమ నాయకత్వం వహించారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్ లో డాక్టర్ రాయ్ పీహెచ్.డీ., ఎం.ఫిల్. పట్టాలను పొందారు. ప్రస్తుతం ఆయన లండన్ లోని ఓవర్సీస్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ (ఓడీఐ గ్లోబల్)లో విజిటింగ్ సీనియర్ ఫెలోగా సేవలందిస్తున్నారు. ఆయన విశిష్ట కెరీర్ లో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్.ఐ.పి.ఎఫ్.పి) డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా, బ్రెజిల్ లోని యు.ఎన్.డి.పి.లోని ఇంటర్నేషనల్ పాలసీ సెంటర్ ఫర్ ఇన్ క్లూజివ్ గ్రోత్ (ఐ.పి.సి-ఐ.జి) లో డైరెక్టర్ వంటి ప్రముఖ పదవులలో రాణించారు. వీటికి అదనంగా, డాక్టర్ రాయ్ ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమంలో అనేక సీనియర్ సలహాదారు పదవులను నిర్వహించారు. భారతదేశ 13వ ఆర్థిక కమిషన్ కు ఆర్థిక సలహాదారుగా, భారత ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి సభ్యుడిగా జాతీయ విధానానికి డాక్టర్ రాయ్ విస్తృతంగా దోహదపడ్డారు. డాక్టర్ రాయ్ నియామకం జి.ఎస్.హెచ్.ఎస్.కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఆయన మేధో నాయకత్వం, గొప్ప విధాన అనుభవం, ప్రపంచ దృక్పథం, విద్యా నైపుణ్యం, పరిశోధన ఆవిష్కరణ, సంస్థాగత వృద్ధిని గణనీయంగా బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు. డాక్టర్ రతిన్ రాయ్ నియామకాన్ని గీతం నాయకత్వం హృదయ పూర్వకంగా స్వాగతించింది. ఆయన దార్శనిక నాయకత్వం, గీతం విద్యా సమాజానికి విలువైన తోడ్పాటును అందించగలదని వారు ఆశాభావం వ్యక్తపరిచారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుడు సుందర్ ఆకస్మిక మృతి

### -మీడియా రంగానికి తీరని లోటు..సహచరుల్లో తీవ్ర విషాదం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుడు సుందర్ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. గత మూడు రోజులుగా అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, కొద్దిసేపటి క్రితం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలిసి కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర పాత్రికేయులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.సుందర్ తన దీర్ఘకాలిక జర్నలిజం ప్రయాణంలో నిష్పక్షపాత ధోరణి, సామాజిక సమస్యలపై లోతైన విశ్లేషణ, ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధతతో ప్రత్యేక గుర్తింపు పొందారు. వార్తను కేవలం సమాచారంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి పనిచేసిన ఆయన అనేక యువ పాత్రికేయులకు మార్గదర్శకుడిగా నిలిచారు. వివిధ కీలక సంఘటనలపై ఆయన చేసిన కథనాలు పాఠకుల విశ్వాసాన్ని పొందాయి. మీడియా రంగంలో విలువలు, వృత్తి నైపుణ్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన సుందర్ మరణం జర్నలిజం ప్రపంచానికి తీరని లోటు. ఆయనతో కలిసి పనిచేసిన సహచరులు సుందర్ లాంటి నిజాయితీ గల పాత్రికేయుడు అరుదు అంటూ భావోద్వేగంతో స్మరించుకున్నారు. నా మిత్రుడిని కోల్పోవడం వ్యక్తిగతంగా నాకు తీవ్ర బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

## శివరాత్రికీ ముస్తాబ్ భౌతున్న కోటిలింగాల

### -జాతరకు ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోటిలింగాల జాతర సందర్భంగా భక్తుల రాకపోకలు భారీగా ఉండనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. మండల పంచాయతీ అధికారి మల్లెల రవీందర్ ప్రసాద్, పోలంపల్లి సర్పంచ్ హేమలత ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య చర్యలు, వీధి దీపాలు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు.భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరం, అంబులెన్స్ సదుపాయం, అత్యవసర సహాయ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛంద సేవకులను నియమించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక శుభ్రత బృందాలను ఏర్పాటు చేశారు. భక్తులు క్రమశిక్షణగా వ్యవహరించి అధికారులకు సహకరించాలని అధికారు లు కోరారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలెం వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా ఉమాదేవి గెలుపు తథ్యం అంటున్న ఇమ్మడి

### -ఓటర్లను అభ్యర్థిస్తున్న కారేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11: వైరా నియోజకవర్గం వైరా మునిస్పల్ ఎన్నికల్లో అభ్యర్థుల తుదిపోరు లో గెలుపు ఓటములు ఇవ్వాల్టితో తెలనున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా ఉమాదేవి 3 వ వార్డ్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సింగరేణి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు తన సహచర అనుచరులతో కలిసి బొర్రా ఉమాదేవి గెలుపు కొరకు పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట వ్యవధికి సమీపంలో నిల్చొని ఓటరు మహాశైలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమారాణి ఎక్రమం సంఖ్య, గుర్తు ను ప్రతీ ఒక్క ఓటర్ కు తెలియపరుస్తూ గెలుపే తథ్యం గా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇమ్మడి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లెల నాగేశ్వర్రావు, గుగులోత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సోనాకు ఘనమైన నివాళ్లు

### -ఇరువురు సర్పంచ్ లు ఆర్థికంగా నగదు వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : సింగరేణి మండలం మేకలతండా గ్రామంలో భూక్యా సోనా ఆకస్మిక మరణ వార్త విన్న దుబ్బ తండా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్, గంగారం తండా సర్పంచ్ నునవత్ కిరణ్ కుమార్ లు సోనా పార్థివా దేహాన్ని సందర్శించి ఘనంగా నీవాళు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ వ్యక్త పరిచ్చినారు. ఈ సందర్భంగా సోనా దహన సంస్కరణ ఖర్చులకు గాను వారి కుటుంబ సభ్యులకు మత్రు నాయక్ 5,000 /



రూపాయలను ఆర్థికంగా అందజేసినాడు. అదే విధంగా గంగారం తండా సర్పంచ్ యూవ నేత నునవత్ కిరణ్ కుమార్ తన గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న వీవిధ గ్రామాల్లాలో కూడా ఆపద ఉందన్న, ఆర్థికంగా ఎవరైనా ఇబ్బంది పడుతున్న తక్షణమే తనవంతు సహాయం గా కొంత నగదు ను అందజేయటం జరుగుతుంది. అదే క్రమంలో భూక్యా సోనా కుటుంబ సభ్యులకు కార్యక్రమం భాగంగా తనవంతు సహాయంగా 2,000 / రూపాయలను ఆర్థికంగా అందచేసినాడు. ఈ కార్యక్రమం లో ఇరువురు సర్పంచ్ లా వెంట గ్రామ పెద్దలు , కార్యకర్తలు , ఎనాయకులు అయినా భూక్యా సాములు, లచ్చిరామ్, బాబురావు, జి. కుమార్, విజయ్, చిట్టి బాబు, భూక్యా సక్రమ్, ఎల్. నరేష్, జాటోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మనవత్వం చాటుకున్న ఎల్ ఐ సీ రమేష్ -ఘనంగా నీవాళ్ళు, ఆర్థికంగా వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : కారేపల్లి మండలం దుబ్బ తండా పంచాయతీ మేకలతండా గ్రామంలోనీ భూక్యా సోనా వయస్సు రీత్య మంగళవారం సాయంత్రం హటాత్తు మరణించడం జరిగింది. ఇ మరణ వార్త తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన, కారేపల్లి మండల సూపరిచితుడు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరుడు, ఎల్ ఐ సీ ఏజెంట్ ఐయ్యిన భూక్యా రమేష్ నాయక్ వెంటనే సోనా మృతదేహన్ని సందర్శించి ఘనంగా నీవాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ఆ భగవంతుడు వారి మనోధైర్యాన్ని చేకూర్చాలని వేడుకున్నాడు. ఎల్ ఐ సీ రమేష్ మాట్లాడుతూ సోనా తన జీవిత కాలంలో అందరితో ఎంతో అప్యంగా పాలకరిస్తూ కలగొలపుగా కలిసి మెలసీ పది మందినీ నవ్విస్తూ, వ్యవసాయ పనుల్లో కుటుంబ సభ్యులకు ముందుండి చర్కుగ్గా పనులను నిర్వర్తించేది అంటూ ఎల్ ఐ సీ పలికినాడు.అ తదనంతరం సోనా దహన కార్యాచరణ కార్యక్రమం నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఐ సీ రమేష్ తనవంతుగా 3,000 / రూపాయలను ఆర్థికంగా అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం ఎల్ ఐ సీ చిన్న కుమారుడు భూక్యా గణేష్ నాయక్, ఎక్స్ ఎం పీ టీ సీ బానోత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గుగులోత్ రవీందర్, భూక్యా శ్రీకాంత్, భూక్యా కుమార్, భూక్యా కబీర్, లావుడియా రాములు, బానోత్ హనుమా బానోత్ వీరేందర్, భూక్యా నందు, బానోత్ లక్ష్మణ్, బానోత్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కోసం ఎదురుచూపులు

-సర్పంచ్ హిరలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ ప్రజలు, రైతులు, రైతు కూలీలు ఈ సంవత్సరం వ్యవసాయం ఆశించినంతగా దిగుబడి రాకపోవడంతో గ్రామస్తులు పల్లెలు విడిచి హైదరాబాద్ లాంటి నగరాలకు పనుల కోసం వలస వెళ్లవలసిన పరిస్థితి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు . గత డిసెంబర్ నెలలో పత్తి, మిర్చి పనులు అయిపోవడంతోను ఏటువంటి కూలి పనులు దొరకక గ్రామ ప్రజలు 100 రోజుల ఉపాధి హామీ పనులు కోసం పై అధికారులను సంప్రదించిన ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. ఇదివరకే ఉన్న ఉపాధి హామీ పనుల పాత పాస్ పుస్తకాలు పనిచేయడం లేదు కొంతమంది మాత్రమే ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. మిగతా వారికి లిస్టులో మీ పేరు లేదు అని కొత్త ఉపాధి పుస్తకాలు తీసుకొని పనిలోకి రావాలని సలహా ఇస్తున్నారు.దయచేసి ఈ విషయమై పై అధికారులు స్పందించి ఉపాధి హామీ కొత్త పుస్తకాలు మంజూరు చేసి మాకు ఉపాధిహామి పనులు కల్పించి ఆదుకోవాలని రైతులు రైతులు రైతుకూలీలు గ్రామస్తులు ప్రభుత్వాన్ని ముక్తా కంఠం తో కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్- బాజోజు. ప్రవీణ్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : సింగరేణి మండలంలో జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్- బాజోజు. ప్రవీణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు తో కలిసి ప్రాథమిక పాఠశాల కొత్త తండా , ప్రాథమిక పాఠశాల పేరుపల్లి అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల గుంపెళ్ళగూడెం భవిత సింగరేణి పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసీ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీషులో చదవడం రాయడం స్పష్టంగా రావాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు పూర్తిగా వచ్చి ఉండాలని, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థికి పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఉపాధ్యాయులు తల్లితండ్రులతో కలిసి పాఠశాలని అభివృద్ధి పథంలో నడపాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను సంరక్షించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీర శంకర్, బానోత్ శ్యామ్ లాల్, చాగంటి నాగేశ్వరావు, హరిశ్, సమ్మయ్య, దేవ్ సింగ్, లక్ పతి, కొండం రమేష్, ఎంఐఎస్ మోతిలాల్, సి సి ఓ భూక్యా విజయ్ కుమార్, సి ఆర్ పి లు రాములు, పరమేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహబుబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కుటుంబ సభ్యుల తో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న

బిసామాజిక కార్యకర్త శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)మహబుబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసిఓటుహక్కువినియోగిచుకున సామాజిక కార్యకర్త శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ ఈ సందర్బంగా ఆనంద్ కుమార్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఇది పౌరులకు తమ ప్రభుత్వాన్ని ఎన్నుకునే, విధాన నిర్ణయాలను ప్రభావితం చేసే అధికారాన్ని ఇస్తుంది. ఓటు ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావడం, బాధ్యతాయుతమైన నాయకులను ఎంచుకోవడం మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం సాధ్యమవుతుంది. ఇది ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది.అని అన్నారు.తమకు సంబంధించిన సమస్యలు (విద్య, ఆరోగ్యం, రోడ్లు) మరియు విధానాలపై పౌరులు తమ అభిప్రాయాన్ని తెలిపే అవకాశాన్ని కల్పిస్తుంది. తమ ప్రతినిధులను నేరుగా ఎన్నుకునే హక్కు, తద్వారా తమకు ఇష్టమైన వారిని అధికారంలోకి తీసుకురావచ్చు ఓటు ద్వారా ప్రజలు ప్రభుత్వానికి జవాబుదారీతనం పెంచుతారు. సరిగ్గా పనిచేయని ప్రభుత్వాలను మార్చే శక్తి ప్రజల చేతుల్లో ఉంటుంది ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి పునాది. ఇదిపౌరస్వేచ్ఛను,హక్కులనుకాపాడుతుంది.తెలిపారు సామాజిక మరియు ఆర్థిక మార్పులను తీసుకురావడానికి ఓటు ఒక ముఖ్యమైన సాధనం. సమాజ శ్రేయస్సును కోరుకునే విధానాలను ఇది ప్రభావితం చేస్తుంది. ఓటు వేయకపోవడం అంటే, ఇతరులకు మీ భవిష్యత్తును నిర్ణయించే అధికారాన్ని ఇవ్వడమే. కాబట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, మెరుగైన సమాజంకోసం ప్రతి ఒక్కరూ ఓటుహక్కునువినియోగించుకోవాలి. నగర ప్రజలు అందరు కూడా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో అందరు కూడా సామాజిక బాధ్యత తో నడుచుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు పంచి గెలవాలనుకుంటున్నారు..!

- మాజీమంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ విమర్శలు

- మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని 21 డివిజన్ గీతం పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి కుటుంబం - ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి వెంకటేష్ గౌడ్) కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు పంచి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గెలవాలనుకుంటున్నారని మాజీ మంత్రి డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బుధవారంమాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో గీతం పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలిక ఎన్నికలో విచ్చల విడిగా మందులు ఏరులై పారిందనీ..అధికార పార్టీ నాయకులు డబ్బులు పెద్దమొత్తంలో పంచారు..ప్రతి నియోజక వర్గానికి నిధులు వచ్చాయన్నారు. పోలీస్ లు దగ్గర ఉండి పంపిణి చేయించారన్నారు.పోలీస్ అధికారులు పకడ్బందీగా పనిచేసేవారు..ఇప్పుడే ఈ పరిస్థితి కనిపిస్తుందన్నారు.ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను మాత్రం వేధింపులకు గురిచేసారన్నారు.అధికార దుర్వినియోగానికి పాలపడుతున్న ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదన్నారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ



కూడా సరిగ్గా చేయలేదన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ ని ఎదుర్కోవడానికి బీజేపీ..కాంగ్రెస్ తో పాటు ఇతర అభ్యర్థులు ఏకమై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని అనుకుంటున్నారని అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ లేదు.. ఉనికి లేదని మాట్లాడిన నాయకులు ఎందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను చూసి ఎందుకు భయపడుతున్నారనీ ప్రశ్నించారు.రాబోయే ప్రభుత్వం మాదనీ..మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.ప్రభుత్వానికి దమ్ము ఉంటె జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టి రెఫరెండంగా ముందుకు రావాలన్నారు.ఒంటరిగా ఎన్నికల్లో నిలబడ్డాం సగానికి పైగా మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటామన్నారు

# భయం వీడితే జయం మనదే

-పరీక్షలంటే విద్యార్థులు భయపడవద్దు

-ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు సోహెల్ అహ్మద్



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : విద్యార్థులు పరీక్షలంటే ఎటువంటి ఆందోళన, భయపడాల్సిన అవసరం లేదని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సోహెల్ అహ్మద్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ పాఠశాలలో బుధవారం ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు జిల్లా వైద్యశాఖ అధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) డాక్టర్ బి.రామారావుతో కలిసి మార్చి నెలలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా హాజరయ్యే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశలో ఉన్నప్పుడు పిల్లలు



తల్లిదండ్రులతోనూ, ఇతర వ్యక్తులతోనూ, సామాజిక పరిస్థితులతోనూ సరైన సర్దుబాటు ధోరణి అలవర్చుకోకపోవటం చేత పర్సనాలిటీ లోపాలు ఏర్పడే అవకాశాలున్నాయన్నారు. ఈగో, సూపర్ ఈగోల మధ్య సంఘర్షణ ఏర్పడటం వల్ల ఇటువంటి పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. ఇలాంటి వారినే సైకాలజీలో న్యూరోటిక్ పర్సనాలిటీస్ అంటారన్నారు.వీరిలో అకారణ భయాలు, ఆందోళనలు, హైపోఖాండ్రియా వంటి లక్షణాలు కలుగుతుంటాయన్నారు. వీరికి పరీక్షలు సమీపిస్తున్నాయి అనగానే భయాందోళనలు కమ్ముకుంటాయని దీనినే యాంగ్జయిటీ న్యూరోసిస్ అంటారన్నారు. ఊపిరి సరిగ్గా తీసుకోలేకపోవటం, ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, నిస్సత్తువ, కడుపునొప్పి, తలనొప్పి, పల్స్‌రేటు పెరగటం, నోరు, పెదాలు ఎండిపోవటం, కండరాలు బిగపట్టేయటం, అరచేతులు, అరికాళ్లు చెమ్మబారటం వంటి సొమాటిక్ లక్షణాలు కన్పిస్తాయని వివరించారు. కాబట్టి భయం వీడితే జయం మనదేనని.. ఆత్మ విశ్వాసమే లక్ష్యసాధనకు ప్రధాన ఆయుధం అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు, సన్నిహితుల సూచనలు, ప్రణాళికాబద్ధ ప్రిపరేషన్ దోహద పడతాయన్నారు.భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షా హాల్లోకి వెళ్లగలిగితే సగం విజయం సాధించినట్లేనన్నారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకొని ఒత్తిడికీ గురికాకుండా పరీక్ష హాల్లో ప్రశ్న పత్రం తీసుకోగానే క్షుణంగా చదివి వెంటనే ఓ ప్రణాళిక రూపొందిచుకోవాలి అన్నారు. బాగా వచ్చిన ప్రశ్నలు, కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు, రాని ప్రశ్నలను గుర్తించాలని, మొదటగా బాగా వచ్చిన ప్రశ్నలనే రాయాలన్నారు. తర్వాత కొద్దిలోపంతో వచ్చిన ప్రశ్నలు ఆ తర్వాత మిగతావటి గురించి ఆలోచిపజేయాలనీ తెలిపారు. సమయాన్ని గమనిస్తూ అన్నీ ప్రశ్నలకు సమాధానాలు చక్కగా రాయగలిగేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, హెల్త్ సూపర్ వైజర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ బీబీ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





మహబూబ్ నగర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి వెంకటేష్ గౌడ్)మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు నంబర్ 9లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ నిర్వహణను పరిశీలించారు. అలాగే వార్డు నంబర్ 10లోని ఉర్దూ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియను సమీక్షించారు. వార్డు నంబర్ 06 అమిస్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో, అలాగే వార్డులు 05 , 06 పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు

## కూలీలకు ఉపాధి హామీ పై ఆశ యువతకు క్రీడలపై ఆశయం

అనంతరం సర్పంచ్ కొర్సా రమేష్

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 12 : జూలూరుపాడు మండల పరిధిలో అనంతరం గ్రామ సర్పంచ్ బ్రతకడానికి ఒక ఆశ ఇలా బ్రతకాలి అన్న దానికి ఒక ఆశయం అన్నట్లు ఒక ప్రక్క రోజువారి కూలీల పంటలు సరిగ్గా లేకపోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు కనీస అవసరాలకు ఉపయోగపడతాయి అని ఉపాధి హామీ పై మరోపక్క ఎంతోమంది యువతి యువకులు చదివిన చదువులకు ఉద్యోగాలు దొరకక క్రీడలపై ఆసక్తికరమైన ఆలోచనలు ఉన్నారు దాన్ని దృష్టిలో ఉంచుకొని అనంతరం సర్పంచ్ రమేష్ క్రీడలపై శ్రద్ధ చూపిన సర్పంచ్ రమేష్ ఉపాధి హామీ కూలీలకు ఉపయోగపడు పనిముట్లను అందజేశారు. క్రీడలు పై ఆసక్తి ఉన్న యువత గ్రామస్థాయి నుండి మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో అనంతరం యువత ముందుకు వెళ్లాలని సదుద్దేశంతో అనంతరం గ్రామ క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంజ రవికుమార్ పంచాయతీ కార్యదర్శి శైలజ ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి ఉపాధి హామీ కూలీలు అనంతరం యువత యువకులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలో టేకు చెట్లు నరికివేత -జరిమానా విధించిన ఫారెస్ట్ అధికారులు



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : ఆశ్రమ పాఠశాలలో టేకు చెట్లు నరికివేత.. మండల పరిధిలోని గేట్ కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో టేకు కలప చెట్టును నరికి వేసిన విషయమై దీనిపై స్పందించిన అడవి శాఖ అధికారులుఆరు రోజులు పాటు విచారణ జరిపారు. దీనికి సంబంధించి కారేపల్లి ఎఫ్.ఆర్.ఓ ఎపప్రదైటీస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గేట్ కారేపల్లి బాలిక ఆశ్రమ పాఠశాలలో అనుమతులు లేకుండా అక్రమంగా మూడు టేకు చెట్లను నరికి వేయడంతో పాఠశాల హెచ్ఎం వెంకట రమణబుధవారం 22,714 రూపాయలు జరిమానా అటవీశాఖకు చెల్లించారు. స్వాధీనం చేసుకున్న టేకు కర్రను ఇల్లందు డిపోకు తరలిస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మండలంలో పంచాయతీలలో ఉపాధి హామీ పనిముట్లు పంపకం





జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 12 : జూలూరుపాడు మండలం వేరువేరు గ్రామపంచాయతీలో జాతీయఉపాధిహామీ పథకం కింద పనిచేసే కూలీలకు పనిముట్లు పంచిన పాలు పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు. రోజు సాయిరాం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసే ఉపాధి కూలీలకు సర్పంచ్ బానోత్ సుమలత చేతుల మీదుగా పనిచేయుటకు పారలు గడ్డపారలు బొచ్చులు లాంటి పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నల్లబండబోడు గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేసేందుకు అవసరమైన పలుగు, పారలు పనిముట్లను అందజేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ గడిగ సింధు, ఉప సర్పంచ్ కల్తి ప్రసాద్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 10 గుంటల స్థలం కోసం అత్తను కడతేర్చిన కర్కోటక అల్లుడు

అల్లుడు చేతిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న మామ

అన్న ఆస్తికోసం తమ్ముడు తపన

క్షణికా వేశం వల్ల మూడు కుటుంబాలు బలి

జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 12 :జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామ లో టాఖ్య తండాలో ఒక హృదయ విధారకమైన ఘటన చోటు చేసుకుంది. ధరావత్ రామదాసు కౌసల్య దంపతుల కుమార్తె లక్ష్మి ని మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామం మంగ్లీ తండా లో గల బానోతు రాములు కొడుకు బానోతు రాజేష్ కు వివాహమైంది అన్యోన్యంగా ఉంటున్న ఆ దంపతులకు ఇద్దరు పిల్లలు పాప బాబు కొద్దిరోజుల క్రితం నిందితుడు రాజేష్ అన్న రమేష్ కు రెండవ భార్యగా బేతాళ పాడు టాక్య తండా కు చెందిన ఒక మహిళను రాజేష్ అత్త మామ సంబంధం కుదిరించారు. రెండో భారీగా వెళ్తున్న మహిళకు కనీస భరోసా నిమిత్తం రాజేష్ తండ్రి పేరు న ఉన్న ఆస్తిని 10 గుంతల స్థలం రాసి ఇవ్వాలని కోరగా దానికి నిరాకరించిన రాజేష్ తన అత్తమామలను ఆ సంబంధం వద్దు అని మందలించాడు. ఇరు



వర్గాలకు ఇష్టమైన సంబంధం వద్దని చెప్పలేక ధరావత్ రామదాసు కౌసల్య 10 గుంటల అగ్రిమెంట్ భరోసా మీద ఎట్టికేలకు ఫిబ్రవరి 8 న పెళ్లి చేశారు. ఇది మనసులో ఉంచుకున్న రాజేష్ అత్తమామలను చంపాలని నిర్ణయం తీసుకున్నాడు. పెళ్లి సందడి లో ఉన్న అత్తమామలను మూడవరోజు రాత్రికి ఎలాగైనా చంపాలని నిర్ణయం తీసుకొని అత్తమామలను నమ్మించి బాగా మద్యం తాగించాడు. మద్యం మత్తులో ఉన్న అత్తమామలకు నిద్ర పట్టిన విషయం తెలుసుకున్న నిందితుడు రాజేష్ విద్యుత్ షాకు ఇచ్చి అత్త కౌసల్యను చంపేశాడు మామకు కరెంట్ షాక్ ఇవ్వగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు ఇంతలో అతను అన్న రమేష్ భార్య రాజేష్ భార్య నిద్రలో నుంచి తేరుకొని కేకలు వేయగా వారిని ఇంట్లో ఉన్న చాకుతో దాడి చేసి నిందితుడు అన్న భార్య లక్ష్మి చిన్నపాటి గాయాలతో బయటపడ గా అన్న రమేష్ రెండు వ భార్యకు ముక్కుపై గాయాలయ్యాయి. అప్రమత్తమైన చుట్టుప్రక్కల జనాల్ని చూసి నిందితుడు బయటకు వెళ్లిపోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా అపస్మారక స్థితిలో ఉన్న ధరావత్ రామదాసు ను ఆసుపత్రికి పంపి గార్ల పోలీస్ స్టేషన్ లో కేసు ఫైల్ చేసి ధరావత్ కౌసల్య శవాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా చేసి ధరావత్ కౌసల్య స్వగ్రామం భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామ నికి ప్రభుత్వ వాహనంలో తరలించారు. ఇంతటి జాతకానికి పాల్పడ్డ నిందితుడిని చట్టపరమైన కఠిన గారా శిక్ష విధించి ధరావత్ రామదాసు కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా బేతాళపాడు ప్రజలు కోరారు.

# ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా గుండె వాల్వ్ చికిత్స

72 ఏళ్ల వృద్ధురాలికి మిట్రల్ వాల్వ్ లీకేజీపై విజయవంతమైన మినిమల్ ఇన్వేసివ్ చికిత్స

సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల అరుదైన విజయం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)వృద్ధాప్యంలో గుండె ఆపరేషన్ అంటే ప్రమాదమనే భయాన్ని చెదరగొడుతూ, ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే 72 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా చికిత్స అందించినట్లు సికింద్రాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు.కొన్ని నెలలుగా ఆమెకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చిన్న పని చేసినా ఆయాసం, తీవ్ర అలసట వంటి సమస్యలు ఉండేవి. మొదట వీటిని వయస్సు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేశారు. అయితే పరిస్థితి విషమించి గుండె వైఫల్యంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. పరీక్షల్లో ఆమె మిట్రల్ వాల్వ్‌లో తీవ్రమైన లీకేజ్ ఉన్నట్లు గుర్తించారు. వైద్యుల ప్రకారం, భారతదేశంలో 65 ఏళ్లు పైబడిన వారిలో ప్రతి 10 మందిలో ఒకరికి వాల్వ్ సంబంధిత సమస్యలు ఉండే అవకాశం ఉంది.ఆమె వయస్సు మరియు ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ హార్ట్ సర్జరీ ప్రమాదకరమని భావించారు. దీంతో మల్టీడిసిప్లినరీ హార్ట్ టీమ్ కేసును సమగ్రంగా పరిశీలించింది.డా. ప్రమోద్ కుమార్ కుచులకంటి, డైరెక్టర్ స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్ & అడ్వాన్స్డ్ కోరనరీ ఇంటర్వెన్షన్స్ నాయకత్వంలో, డా. సాగర్ చంద్రశేఖర్ భుయార్, డా. ఎన్. శివ ప్రసాద్ నాయుడు, డా. అమరేంద్ర కుమార్ సింగ్, డా. పర్వ్తరాజ్ వరుణ్ గౌతమ్, డా. సుబ్రహ్మణ్యం సమన్వయంతో కాథెటర్ ద్వారా మినిమల్ ఇన్వేసివ్ పద్ధతిలో చికిత్స నిర్వహించారు. కాలి రక్తనాళం ద్వారా చిన్న ట్యూబ్ పంపించి, ఆధునిక ఇమేజింగ్ సాయంతో వాల్వ్ లీకేజీని తగ్గించారు.ఈ సందర్భంగా డా. ప్రమోద్ కుమార్ కుచులకంటి మాట్లాడుతూ, “వృద్ధుల్లో కనిపించే ఆయాసం, అలసటను కేవలం వయస్సు కారణంగా భావించకూడదు. సకాలంలో పరీక్షలు చేయించుకుంటే ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే ఆధునిక పద్ధతుల్లో సురక్షితంగా చికిత్స చేయవచ్చు. హార్ట్ టీమ్ సమిష్టి నిర్ణయం వల్ల ప్రతి రోగికి తగిన చికిత్సను ఎంపిక చేయడం సాధ్యమవుతోంది,” అన్నారు.ప్రస్తుతం రోగి స్థిరంగా ఉండి, శ్వాసలో గణనీయమైన మెరుగుదలతో రోజువారీ పనులు స్వయంగా చేసుకుంటున్నారు.మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం సహకారంతో ఇటువంటి అత్యాధునిక గుండె చికిత్సలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వైద్య బృందం తెలిపారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు.. పదవుల కోసం ప్రజలను మోసం చేశారు.....

చందానగర్ లో రాజ్యాంగ నిర్మాత సాక్షిగా పిరాయిశీపు దారులపై శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నిప్పులు...

పదవుల కోసం విలువలు తాకట్టు.. స్వలాభం కోసం డివిజన్ల తాకట్టు..

గడువు ముగిసినా పాపం పోదు.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే!

నాడు అధికారంలో ఉన్న కారులో షికారు..నేడు అధికారం లో ఉన్న చేతిలో చేయి....

రాజ్యాంగం నుండి తప్పించుకున్నా ప్రజా కోర్టులో శిక్ష తప్పదు...

లోకల్ గైడ్ :శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి,ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, గెలిపించిన ప్రజలకు, పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంత మంది కార్పొరేటర్ల పాపాలకు



నిష్కృతి లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. నేటితో కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేత్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజ్యాంగం రాసిన మీ సాక్షిగానే.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేసిన ఫిరాయింపుదారులను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా శిక్షించాలి.

### నాడు కారులో షికారు.. నేడు చేతిలో చేయి!

బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించి, తీరా అధికారం మారగానే నైతిక విలువలను వదిలేసి కాంగ్రెస్ గూటికి చేరడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. అంబేత్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను వీరు తుంగలో తొక్కారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం అంటే.. పరోక్షంగా రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్‌ను అవమానించడమే అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్వలాభం కోసమే ఈ జంపింగ్‌లు జరిగాయని, దీనిని ప్రజలెవరూ హర్షించడం లేదని పేర్కొన్నారు.

### ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

అంబేత్కర్ విగ్రహం సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడి పుట్టించాయి. నేటితో మీ పదవీ కాలం ముగిసింది, రేపటి నుంచి మీరు కూడా ‘మాజీ‘ లే, ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ఈ ‘మాజీ‘లకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

### పిరాయింపు దారులను డివిజన్ల నుంచి తరిమికొట్టండి

అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ



కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్ళిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దు. ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పండి అని బీఆర్ఎస్ నేతలు ప్రజలను కోరారు. ఇలాంటి వారికి టికెట్లు ఇస్తే చిత్తుగా ఓడించేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంబేత్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

### ముగిసిన అధికారం.. మిగిలిన అపవాదు

అధికారం శాశ్వతం కాదని, నమ్ముకున్న సిద్ధాంతం, నిలబడ్డ విలువలెప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని, కానీ ఈ ఫిరాయింపు ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్థానిక నేతలు ఎద్దేవా చేశారు.

# బూర్గుల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచ్ రాజ్ గోపాల్ రెడ్డి

అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన బూర్గుల సర్పంచ్ రాజ్ గోపాల్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులను గ్రామ సర్పంచ్ చిలుక మర్రి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని పదో వార్డు వార్డులో ఈ డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామంలోని డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడానికి ఈ పనులను చేపట్టినట్టు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మీడియాకు తెలిపారు. బూర్గుల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు . ఈ కార్యక్రమంలో బూర్గుల ఉపసర్పంచ్ చిన్నయ్య గారి శివ లీల, వార్డు సభ్యులు కవిత, సత్యనారాయణ, స్వప్న, తేజశ్రీ రామ్, పవన్ కుమార్, సంతోష్ కుమార్ గౌడ్, హరీశ్వర్, శేఖర్, జంగమ్మ, మాజీ సర్పంచ్ పరశురాం, మాజీ వార్డ్ సభ్యులు ఎల్లయ్య, కిష్టయ్య, జంగయ్య, తిరుపతి, రాజేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల నుంచి తిరిగివస్తుండగా రోడ్డు ప్రమాదం

## ఒకే కుటుంబానికి తీవ్ర గాయాలు ఆందోళనలో బంధువులు

మిడ్జిల్ పిబ్రవరి 11(లోకల్ గైడ్):మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ మర్లబాయి తాండకు చెందిన రమేష్, రజిత దంపతులు తమ పిల్లలు యశ్వంత్ కుమార్, వస్మిత, వర్షితలతో కలిసి జడ్చర్ల మండలం చిన్న ఆదిరాల గ్రామపంచాయతీ పరిధిలోని నెలబండతండాలో జరిగిన బ్రహ్మోత్సవాలకు హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.పెద్దగుండ్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ఉడుగులగడ్డతాండ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కుటుంబ సభ్యులందరూ గాయాలపాలయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు మానవతా దృక్పథంతో స్పందించి 108 అంబులెన్స్ ద్వారా వారిని ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు.వైద్యుల నివేదిక ప్రకారం రజితకు రెండు కాళ్లు మోకాలి కింద భాగంలో విరిగినట్లు నిర్ధారణ కాగా, కుమారుడు యశ్వంత్ కుమార్‌కు తలకు తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై స్థానిక పోలీసులను సంప్రదించగా ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పేర్కొన్నారు.ఈ ప్రమాదం మరోసారి గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై అవగాహన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ సమేతంగా ప్రయాణించే సమయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని ప్రజలు సూచిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు

పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




రామగుండం ఫిబ్రవరి 11:(లోకల్ గైడ్)జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్లెయిర్స్, గౌతమ్ నగర్ లోని ప్రగతి పాఠశాల, రాంనగర్ లోని హోట్ హై స్కూల్, అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వేయి 470 మంది (56.49) శాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5%, 11 గంటలకు 24.31%, 1 గంట వరకు 42.12% పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ మండల కేంద్రంలో శివ స్వాముల మహా పడి పూజ



మిడ్జిల్ ఫిబ్రవరి 11:(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలో శివ స్వాముల మహా పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ మామిడి మాడ లక్ష్మి భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివ స్వాముల ఆశీస్సులు పొందారు. వేదమంత్రాల నడుమ పండితులు మహా పడి పూజను నిర్వహించగా, భక్తులు హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివ స్వాముల కృపతో మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# ఓటమి భయంతో బీజేపీ కార్యకర్తలపై దాడులకు తెగబడిన కాంగ్రెస్ గుండాలు

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణం 9 వ వార్డులో ఎ=ఖ జూనియర్ కళాశాల వద్ద దొంగ ఓటు వేయటానికి వచ్చిన వారిని అడ్డుకున్నందుకు బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు ఉరుదొండ రవి, ఉరుదొండ ప్రవీణ్, జంగం మణి లతో పాటు 12 మంది ప్రత్యక్ష దాడి చేయటం జరిగింది. ముగ్గురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.

# సామాన్యుడిలా క్యూలైన్‌లో నిలబడి ఓటు వేసిన షబ్బీర్ అలీ



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో కామారెడ్డి పట్టణం రాజకీయ కోలాహలంతో నిండిపోయింది. బుధవారం జరుగుతున్న ఈ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తన ఓటు హక్కును వినియోగించుకొని పౌర బాధ్యతను చాటుకున్నారు.ఉదయాన్నే పట్టణంలోని వార్డు నెంబర్ 49, పోలింగ్ స్టేషన్ నెంబర్ 151 (గంజ్ స్కూల్) కు చేరుకున్న షబ్బీర్ అలీ గారు, ఎటువంటి హంగూ ఆర్భాటం లేకుండా ఒక సాధారణ పౌరునిలా క్యూలైన్‌లో నిలబడ్డారు. తన వంతు వచ్చే వరకు వేచి చూసి ఓటు వేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఓటు వేసిన అనంతరం షబ్బీర్ అలీ గారు మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. పట్టణ ప్రగతిని కాంక్షించే వారు ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా వేయాలి. కామారెడ్డి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ తీర్పును ఇవ్వాలని, స్థానిక పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. చైతన్యవంతమైన పౌరులు సెలవు దినంగా భావించకుండా, ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు శాతం పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్‌లిఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి మున్సిపాలిటీ లోని వార్డు



నెంబర్ 18 లిమ్రా గార్డెన్ సమీపం లో గల ప్రైమరీ స్కూల్, , పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం జూం.అశీ.55 పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# శివస్వాముల ఇరుముడి మహాపడిపూజ లో పాల్గొన్న మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్



మిడ్జిల్ ఫిబ్రవరి 11:(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్వహించిన శివస్వాముల ఇరుముడి మహాపడిపూజా కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదమంత్రాల నడుమ పండితులుమహాపడిపూజను నిర్వహించగా, శివస్వాములు ఇరుముడులతో ఆలయ ప్రాంగణానికి చేరుకొని భక్తి భావంతో పూజల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ మాట్లాడుతూ శివస్వాముల ఆశీస్సులతో మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# తుల్జా భవాని ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ ఫిబ్రవరి 11:(లోకల్ గైడ్):మిడ్జిల్ మండలం చేద్వాట్ తండాలో కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ నివాసంలో ఘనంగా నిర్వహించిన తుల్జా భవాని అమ్మవారి ఉత్సవాల్లో బుధవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు, యువకులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ బాండ్లతో, ప్రత్యేక అలంకరణలతో తండా ప్రాంతం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తుల్జా భవాని ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, ఉత్సవాలకు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సత్తా చాటిన మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు

### గెలుపొందిన క్రీడాకారులతో బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్






కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి11( లోకల్ గైడ్ ప్రతినిధి) చిన్నారులను పాఠశాల స్థాయి నుంచి విద్యతోపాటు క్రీడలలోనూ ప్రోత్సహించాలని అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా ఇండోర్ స్టేడియంలో ది గాడియమ్ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ది గాడియమ్ 6వ ఎడిషన్ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ బుధవారంతో ముగిసింది. ఈ టోర్నీలో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. యు 13 విభాగంలో కేయ కోసరాజు మొదటి స్థానంలో నిలువగా, యు 11 బాలికల డబుల్స్ విభాగంలో నర్రా హర్షిని, శాన్వి లు రజత పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ అకాడమీ వ్యవస్థాపకులు ముప్పాల వేణు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి మరింతమంది క్రీడాకారులను దేశానికి అందించడమే లక్ష్యమని వెల్లడించారు. తమ అకాడమీ కోచింగ్ సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో శిక్షణ ఇవ్వడమే మా విజయాలకు కారణమని తెలిపారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

### సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టీఎల్ రవి



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీఐటీయూ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ (ఎస్ఎఫ్ఐ )జిల్లా కార్యదర్శి టీ ఎల్ రవి పిలుపునిచ్చారు. బుధవారం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావిరి సుధాకర్ టీఎల్ రవి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక చట్టాలు హక్కులను హరించారని ఆరోపించారు. దీంతో కనీస వేతన చట్టం, సామాజిక భద్రత, సమ్మె చేసుకునే హక్కు, సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి, వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని, రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డి దారిన తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని, ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా రూ 25 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరం చిరంజీవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కర్నే లాజర్, కార్మిక సంఘం నాయకులు నంద, మహేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలో యువకుడిపై బిఆర్ఎస్ నాయకుల దాడి..రూరల్ పిఎస్ లో ఫిర్యాదు



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏడవ డివిజన్ బూత్ నెంబర్ 28లో ఇండిపెండెంట్ అభ్యర్థి కురువ మంజుల తరపున పోలింగ్ ఏజెంట్ గా ఉన్న శ్రీధర్ పై అదే డివిజన్లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు దాడి చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం తాను పోలింగ్ కేంద్రంలో ఉండగా 8 మంది బిఆర్ఎస్ నాయకులు అకస్మాత్తుగా వచ్చి తనపై దాడికి పాల్పడ్డారని ఈ దాడిలో తన ముఖానికి పెదవులకు తీవ్ర గాయాలు అయ్యాయని వెల్లడించారు. వెంటనే సదరు నిందితులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సైబరాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బందోబస్తును సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఇతర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీ లోని రావెల్ కోల్ జెడ్పీహెచ్ స్కూల్, ఎల్లంపేట జెడ్పీహెచ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలలో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న లాల్ గడి మలక్ పేట్ జెడ్పీహెచ్ స్కూల్, అలియాబాద్ ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పఠాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలలోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణం లో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. సైబరాబాద్ సీపీ వెంట డాక్టర్ ఎం.రమేష్ శేరిలింగంపల్లి డిసిపి సీ.హెచ్.శ్రీనివాస్,కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్కూల్ బిల్డింగ్ పై పడిపోయిన భారీ వృక్షం -ఎటువంటి అనుమతులు లేకుండా నే నరికివేత?

### -ఎం ఈ ఓ మాటలు బేకతర్



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రభుత్వం లక్షలాది రూపాయలు హరితహారం పేరుతో ఖర్చు చేస్తుంటే మరొకవైపు ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను తొలగిస్తున్న వైనం ఇది. చెట్లు తొలగించాలంటే అటవీ శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయిందనే చందాగా పాఠశాల ప్రహరీ కోసమని పాఠశాల హద్దుపై ఉన్న చెట్టును నరికేస్తే ఆ చెట్టు పూర్తిగా స్కూల్ బిల్డింగ్ పై ఒరిగి స్లాబ్ కు నష్టం చేకూర్చిన ఘటన సింగరేణి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావొజీతండా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ ఉంది. అయితే స్కూలుకు సంబంధించి ప్రహరీ ఏర్పాటుకు ఇటీవల రూ.5 లక్షలు మంజూరు అయ్యాయి. పాఠశాల హద్దులపై చెట్లు ఉన్నాయి. విద్యార్థులకు చల్లదనం ఉండాలని సంకల్పంతో కొన్ని సంవత్సరాల క్రితం ఆ చెట్లను నాటారు. కాగా గోడ నిర్మాణాన్ని చేపట్టిన వ్యక్తి చెట్లను తొలగించే ప్రక్రియ ప్రారంభించాడు.అందులో ఒక పెద్ద వృక్షం నరకడానికి స్థానిక ఎంఈఓ జయరాజుకు తెలుపగా ఎంపీడీఓ ఇతర అధికారుల అనుమతి తీసుకొని చెట్టు తొలగించాల్సి ఉంటుందన్నారు. అయితే ఎవరి అనుమతి తీసుకోకుండానే మంగళవారం సాయంకాలం చెట్టును నరికి వేసే క్రమంలో ఆ చెట్టు కాస్త స్కూల్ బిల్డింగు పై పడిపోయింది. దీంతో స్కూల్ బిల్డింగు స్లాబ్ పై భాగంలో కొంతమేర దెబ్బతిన్నది. ఈ విషయమై ఎంఈఓ జయరాజు ను నమస్తే తెలంగాణ వివరణ కోరగా చెట్లను తొలగించమని తాము చెప్పలేదని, అధికారుల అనుమతి తీసుకోవాలని చెప్పినా సంబంధిత వ్యక్తులు వినిపించుకోలేదన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అయితే చెట్లు తొలగించిన వ్యక్తి హడావుడిగా గ్రామ పంచాయతీ తీర్మానం చేసినట్లుగా అనుమతి తీసుకోవడం కోసమేరుపు.

## మున్సిపల్ ఎన్నికలలో టీఆర్పి అభ్యర్థులకు అండగా జిల్లా నాయకత్వం

### -పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా జిల్లా నాయకత్వం చురుకుగా వ్యవహరించింది. ఈ సందర్భంగా చేవెళ్ల, మొయినాబాద్, చిలుకూరు మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియను టీఆర్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగాలని ఆయన సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్ల వివరాలను పరిశీలించి, వారికి ఓటర్ స్లిప్పులు అందజేస్తూ, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి చురుకుగా సహకారం అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమని, ప్రతి ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలలో మంచి స్పందన లభిస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పటేల్ కృష్ణ, లలితా రాణి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, మీడియా ఇంచార్జి ప్రశాంత్ నేత, పొనుగోటి సందీప్, చేవెళ్ల మండల అధ్యక్షులు అశోక్ (అడ్వకేట్), మద్దెగూడెం జనార్ధన్ ముదిరాజ్, సబ్బగారి రాజు, పద్మ, శ్రీకాంత్, బొల్ల దేవి, శ్రీనివాస్, రాజు, కొమురయ్య, రాణి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

### జిల్లా వ్యాప్తంగా 73.87 శాతం పోలింగ్

నారాయణపేట ఫిబ్రవరి 11లోకల్ గైడ్,:నారాయణపేట జిల్లా లో బుధవారం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం గా జరిగాయి.జిల్లాలోని నారాయణపేట మున్సిపాలిటీలో 35,460 ఓట్లకు గాను 26,304 ఓట్లతో 74.18 శాతం పోలింగ్ నమోదు అయింది.మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 23,345 ఓట్లకు గాను 15,369 ఓట్లు 65.83 శాతం పోలింగ్ నమోదు అయింది.మద్దూరు మున్సిపాలిటీ లో12,701 ఓట్లకు గాను 10,834 ఓట్లు 79 శాతం పోలింగ్ నమోదు అయింది.కోసి మున్సిపాలిటీలో 20,248 ఓట్లకు గాను 15,153 ఓట్లు 74.83 శాతం పోలింగ్ నమోదు అయింది.జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## పోలింగ్ రోజు పేటలో 11వేల మద్యం పట్టివేత



నారాయణపేట జిల్లాలోకల్ గైడ్,కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు 11వేల విలువగల మద్యం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.బుధవారం మధ్యాహ్నం 12.30 లకు నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డులో అనధికారిక మద్యం అమ్మకా లపై దాడులు నిర్వహించారు. 22 లీటర్ల బీరు, 5.5 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.నిందితుల గురించి విచారణ కొనసాగు తుందనీ. రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ సుందర్ రాజ్ మరణం పట్ల నాయకుల సంతాపం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రామచంద్రపురం మండలం ఆంధ్రజ్యోతి దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ సుందర్ రాజ్ అకాల మరణం పట్ల సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ..సుందర్ రాజ్ గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా నిబద్ధతతో పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ..రామచంద్రపురం మండల పరిధిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేసిన సుందర్ రాజ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తాను ఎంపీపీగా పనిచేసిన సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విలువైన సూచనలు అందించేవారని గుర్తు చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విద్యుత్ రెవిన్యూ కేంద్రం ప్రారంభం

### -సబ్ ఈ ఆర్ ఓ తిమ్మరావుపేట



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 11 : ఈ రోజు విద్యుత్ రెవిన్యూ కేంద్రం ను తిమ్మరావుపేట గవర్నమెంట్ స్కూల్ లో ప్రారంభం చెయ్యడం జరిగింది. గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులా సమస్యల పరిష్కారానికి తల్లాడ వెళ్లడం జరిగింది. ఇప్పుడు తల్లాడ వెళ్లనవసరం లేకుండా విద్యుత్ రెవెన్యూ కార్యాలయం క్రింద కారేపల్లి, చీమలపాడు , ఎనుకూర్ మండలాలు విద్యుత్ రెవిన్యూ సేవలను వినియోగించుకోవచ్చు. ఈ కార్యక్రమం లో ఎస్ ఏ ఓ. శ్రీధర్, వైరా డీ ఈ. రమేష్, ఏ డీ ఈ యాసిన్ , జె ఏ ఓ నరేష్ , ఏ ఈ. ఉమాకాంత్ , సిబ్బంది పాల్గొన్నారు

## ముగిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



తుర్కపల్లి, ఫిబ్రవరి 11( లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి .ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తుర్కపల్లి 8వ వార్డు సభ్యురాలు తరుణి సుమని శ్రీహరి, బిజెపి నాయకుడు గోగికర్ శ్రీను కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప,ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య ,గుడి పంతులు బ్రహ్మయ్య, మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం ,గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసిర బోయిన చంద్రయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



తుర్కపల్లి, ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలోని శివమాల స్వాములు మండల కాల శివ దీక్షను పూర్తిచేసుకుని బుధవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కట్కూరి వెంకటేశం ,గడ్డమీది రమేష్, జివిలికపల్లి రాములు ,గడ్డమీది నర్సింగరావు, వల్లపు అశోక్, గంగాధారి నరసింహులు, గంగరబోయిన శివ, అరిగే శేఖర్ ,ఎర్ర నవీన్, గంట భాస్కర్, గంగాధరి పవన్, బండారి ఈశ్వర్ సాయి పాల్గొన్నారు

## అబద్దాలతో ప్రజల్ని మభ్యపెట్టలేరు.. వైయస్సార్ పి నాయకులు...

తిరుమల లడ్డు తయారీలో వినియోగించే నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు కలపలేదని సిట్ తేల్చిన నేపథ్యంలో కూటమి నాయకులు తప్పుడు రాజకీయాలు మానుకోవాలని వైఎస్ఆర్సిపి నేతలుహితవు పలికారు. బుధవారం తుగ్గలి లో వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎస్టీ సెల్ జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, మేధావులు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతనమోహన్ రెడ్డి, ఆర్.టి.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. వైస్సార్సీపీ హయాంలో లడ్డు ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. సుప్రీంకోర్టు సిట్ తమ ఛార్జ్ సిట్ లో నెయ్యిలో ఎటువంటి కల్తీ జరగలేదని పేర్కొనడంతో కూటమి నాయకులు ఖంగు తిన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని తెలిపారు.. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ఎంతో పవిత్రమైన ప్పటికీ.. ఎటువంటి ఆధారాలు లేకుండా నెయ్యిలో కల్తీ జరిగిందంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అప్రతిష్ట పాలు చేసేందుకు లడ్డు కల్తీ జరిగిందంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.. సీఎం స్థాయిలో ఉండే వ్యక్తి నిరాహార ఆరోపణలు చేస్తుంటే సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని సిబిఐ విచారణకు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు.. ఆ విచారణలో సిబిఐ ఛార్జ్ షీట

## శాశ్వత బ్రిడ్జిని నిర్మించండి.

తుగ్గలి మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామంలో లింగాల వంక బ్రిడ్జి గత సంవత్సర కురిసిన భారీ వర్షాలకు కుంగిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శాశ్వత బ్రిడ్జిని నిర్మించాలని గిరిగెట్ల గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. గిరి గెట్ల నుంచి డోన్ హైవే వెళ్లే ప్రధాన మార్గం అవ్వడం తో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు ఇది అత్యవసరమన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను గ్రామస్తులు వాహనదారులు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## పట్టిసీమలో పరమశివుని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్..

### ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేద పండితులు..

### ఉత్సవలు సందర్భంగా చేస్తున్న ఏర్పాటులను వివరించిన ఆలయ ఈవో లక్ష్మి

పోలవరం మండలం పట్టిసీమలోని భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించేందుకు బుధవారం పట్టిసీమ ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ లకు ఆలయ ఈ ఓ లక్ష్మి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు, మంగళవాయిద్యాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, కలెక్టర్, జేసీ లను దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలను అర్చకులు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో క్యూ లైన్లు, సమాచార కేంద్రం, ప్రసాదం కౌంటర్లు, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేసే ప్రదేశాలను కలెక్టర్, జేసీ పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల తాకని దృష్టిలో పెట్టుకుని ఆలయ ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో ఎటువంటి తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వారి వెంట అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వెంకటరమణ, డీ ఎస్పీ వెంకటేశ్వరరావు, ఆలయధర్మకర్త మండలి చైర్మన్ కుంచనచర్ల జగన్నాధరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్రరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మి , ఎస్సై పవన్ కుమార్ ,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెసి సమక్షంలో టిడిపిలో చేరిన మున్న గయాజ్ భాష జేసీ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి.వైసీపీలో మైనారిటీల పట్ల జరుగుతున్న వివక్షను నిరసిస్తూ అనంతపురం పార్లమెంటు మైనారిటీ అధ్యక్షుడు మున్నా తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్నా తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం గయాజ్ భాష నివాసానికి వెళ్ళిన చేసి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తాడిపత్రి ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతోనే తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు గయాజ్ భాషా స్పష్టం చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు సరైన గౌరవం దక్కలేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని,రాష్ట్ర అభివృద్ధి కేవలం నారా చంద్రబాబు

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com


## శివరాత్రి వేడుకలకు ఘనంగా ఆహ్వానం: ఎమ్మెల్యే అమిలినేని, ముత్తినేని రాజగోపాల్‌లకు

# కంబదూరు నాయకుల పిలుపు

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11:కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన,పురాతన శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న 61వ శివ పంచాక్షరి మహామంత్ర సప్తాహ మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరుతూ కంబదూరు మండల టీడీపీ నాయకులు బుధవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. గౌరవ పూర్వక ఆహ్వానం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని వారి స్వగృహంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు.ప్రముఖుల రాక,ఎస్సార్సీ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ముత్తినేని రాజగోపాల్ ని కూడా ఈ వేడుకలకు విచ్చేయాల్సిందిగా నాయకులు కోరారు.61 ఏళ్ల వైభవం, ఆరు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా సాగుతున్న ఈ శివ పంచాక్షరి మహామంత్ర సప్తాహం, ఈ ఏడాది 61వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక వేడుకలకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు రావడం గ్రామస్తులకు, భక్తులకు ఎంతో సంతోషాన్నిస్తుంది. కంబదూరు టీడీపీ నాయకులుకార్యక్రమంలో పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో కంబదూరు మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తి పారవశ్యంతో జరిగే ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట, కుంబాభిషేకం, ధ్వజస్థంభం, కళశ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని, ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్.



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11:ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేదపండితులు.ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్న ఎమ్మెల్యే అమిలినేనిశ్రీ.శ్రీ.శ్రీ చాట్లమ్మ దేవి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడు మంచి వర్షాలు కురిసి రైతులందరు మంచి పంటలు పండాలని అమ్మవారికి మొక్కుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మోరెపల్లి గ్రామస్థులు, టీడీపీ



నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట, నాగులు ప్రతిష్ట, కళశ ప్రతిష్ట, మహాకుంభాభిషేకం, ధ్వజస్థంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేబద్ర బాబు, ఎస్సార్సీ ఇన్ఫ్రా చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, టీడీపీ నాయకులతో కలసి పాల్గొనగ గ్రామస్థులు, వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రదక్షిణ చేసి యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమం పూర్తి కావడంతో హోమ గుండంలో పూర్ణాహుతి అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కుకున్నారు.టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని, ముత్తినేని రాజగోపాల్ ని, దేవినేని వెంకటేష్ ని ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో అభివృద్ధి పథంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ

### ముదిగల్లు 4,5వ వార్డులలో మంచి నీరు పైప్ లైన్, పనులకు శంకుస్థాపన



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 12:కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రోజు ముదిగల్లు 4,5వ వార్డుల లో శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో మంచినీటి పైప్ లైన్ పనులకు అంకురార్పణ జరిగింది.ఘనంగా మంచి నీటి పైప్ లైన్ పూజ మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి.సోమశేఖర్సంప్రదాయబద్ధంగా భూమి పూజ నిర్వహించి ఈ పనులను ప్రారంభించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

**హాజరైన ప్రముఖులు:**

మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ ఇంచార్జ్ ఊటంకి రామాంజనేయులు, బంట్రోత్ మంజు, 5వ వార్డ్ అధ్యక్షుడు మంజునాథ్, వడ్డే రమేష్, డీలర్ తలారి రాజశేఖర్, వెంకటేష్, యూనిట్ ఇంచార్జ్ ఎర్రస్వామి, మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పెనుకొండలో సీఐటీయూ నాయకుల బైక్ ర్యాలీ



పెనుకొండ పెనుకొండలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పెనుకొండ సీఐటీయూ కార్యక్రమం నుండి ఎన్టీఆర్ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, దర్గా సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, మున్సిపల్ ఆఫీస్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సీఐటీయూ మండల కన్వీనర్ బాబావలి, వ్యవసాయ కార్మిక సంఘం నారాయణ, వెంకట్ రాముడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వెంకటేష్, జబ్బర్, సూరి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ సుధాకర్, వలి, సలీం, హనుమంతు, నరసింహ, హనుమంతు, ఓబులేసు, శ్రీకాంత్, బాబు, సీఐటీయూ నాయకులు నరసింహ, ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో సీసీ రోడ్డు ప్రారంభం: ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని





కళ్యాణదుర్గం ఆర్బిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఫిబ్రవరి 11:అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కొత్తూరులో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాల నుండి అనుమతి తీసుకున్న ఎమ్మెల్యేకళ్యాణదుర్గం: నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముందడుగు వేస్తున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో రూ. 31.20 లక్షల వ్యయంతో (ఎనుములదొడ్డి రోడ్డు నుండి వన్నూరుస్వామి గుడి వరకు) నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే నేడు ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

**ముఖ్యాంశాలు:**

ఘన స్వాగతం: ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని తో పాటు ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్ గార్లకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అసెంబ్లీ నుండి అనుమతి: మోరెపల్లిలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కొత్తూరులో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాల నుండి అనుమతి తీసుకుని వచ్చానని ఎమ్మెల్యే తెలిపారు.అభివృద్ధి బాట: రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోనూ సీసీ రహదారులు, తారు రోడ్లు నిర్మించి రవాణా కష్టాలను తీరుస్తామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే అమిలినేని చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాల పరీక్షకు ఎవరూ అతీతులు కారు - పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా




కాకినాడ జిల్లా పిఠాపురం ఫిబ్రవరి 11 )సామాన్యుని మొదలుకొని తత్వవేత్తల వరకూ కాలం అందరినీ పరీక్ష పెడుతుందని కాల పరీక్షకు ఎవరూ అతీతులుకారని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పీఠం 98 వ వార్షిక జ్ఞాన మహాసభల ముగింపు సందర్భంగా బుధవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద జరిగిన సభలో ఆలీషా సభ్యులకు అనుగ్రహ భాషణ చేసారు. తాత్వికులు యోగులు అందరూ కాలగమనంతో ప్రయాణం చేసిన వారేనని అన్నారు కాలానికి అతీతంగా ప్రయాణించే జీవి ఏదీ ఈ సృష్టిలో లేదని వెల్లడించారు. ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానాన్ని పెంపొందించు కోవడం ద్వారా కాలం పెట్టే పరీక్షలను తట్టుకునే శక్తి మానవుడికి లభిస్తుందని అన్నారు. అసూయ, ద్వేషం, పగ, దుష్టత్వ భావాలు, మానవ జీవన వ్యవస్థను అస్త వ్యస్తం చేయడం వలన మానవత్వం అంతరింప చేసే మృగాలుగా మానవులు మారిపోతున్నారని ఆధ్యాత్మిక, తాత్విక అమృతం పొందడం ద్వారా మానవత్వ పరిమళాలు సమాజంలో విస్తరింప చేయాలని ఆలీషా సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీఠం చేపట్టిన “నా మొక్క - నా శ్వాస“ కార్యక్రమంలో ప్రతి సభ్యుడూ పాల్గొని తమ వంతుగా ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపుని చ్చారు. నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ తో సమానమని అన్నారు.అనంతరం తత్వమార్గం ఆధ్యాత్మిక డైరీ, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ బ్రోచర్, సమాచారదర్శిని తెలుగు, హిందీ బ్రోచర్, నూతన సభ్యులకు సమాచారం బ్రోచర్ లను ముఖ్య అతిథుల సమక్షంలో పీఠాధిపతి సభలో ఆవిష్కరించారు.సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్. వి. ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ మానవుడు గురువును ఆశ్రయించి భ్రాంతిశక్తులను తొలగించుకున్నప్పుడు తనలోని పరమాత్మను దర్శించు కోగలుగుతాడని తెలిపారు. సూఫీ తత్వ వేత్తలైన ఈ పీఠాధిపతులు జ్ఞాన మహా సభల ద్వారా బ్రహ్మ విద్య నేర్పుతూ విశ్వ మానవ శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నారని కొనియాడారు. పీఠాధిపతి ద్వారా తాత్విక జ్ఞానాన్ని పొందిన శిష్యులు ఆ జ్ఞానాన్ని మరింత మందికి పంచాలని సూచించారు. నా మొక్క నా శ్వాస పేరుతో పీఠం సభ్యులతో మొక్కలు నాటిస్తూ వాటిని సంరక్షిస్తూ అహర్నిశలు పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న పీఠాధిపతి సేవలను కొనియాడారు.అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు, రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ బ్లైండ్ స్కూల్ విద్యార్థులు మరియు కాకినాడ ఉమా మనోవికాశ కేంద్రం విద్యార్థులకు స్కాలర్షిప్స్, పక్షుల ఆహారం కొరకు తయారుచేసిన ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేశారు.సభలో పాల్గొన్న అహ్మద్ అలీషా, పింగళి ఆనంద కుమార్, జి. రామ ప్రసాద్, షేక్. అమీర్ భాషా, యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు,తదితరులు మాట్లాడుతూ గురువును ఆశ్రయించి గురుపథంలో పయినించి జ్ఞాన సాధన చేయువారికి ఆత్మతత్వం తెలియబడుతుందని తెలిపారు. తాత్విక జ్ఞానం పొందడం ద్వారా మనసు శుభ్రపడుతుందని పేర్కొన్నారు. మానవుడు భ్రాంతి శక్తుల నుండి బయటపడాలంటే పీఠాధిపతి అందిస్తున్న ధ్యాన, జ్ఞాన, మంత్ర శక్తులతో కూడిన త్రయా సాధనను అవలం బించాలని పేర్కొన్నారు.పీఠం నిర్వహిస్తున్న తాత్విక బాలవికాస్ ద్వారా ఆధ్యాత్మిక తరగతుల్లో శిక్షణ పొందిన చిన్నారుల ప్రసంగాలు సభికు లను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సినీ దర్శకుడు వంశీ కృష్ణ, సినీ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ దంపతులు, పెద్దాపురం ఆర్ డి ఒ, కె. రమణి, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు ఎగ్గిన నాగబాబు, ఆర్ టి ఎ మెంబర్ చింతా ఉమామహేశ్వరి, జి వి ఎస్ కె. ఫార్మా అధినేత డాక్టర్ కిషోర్ కుమార్ దంపతులు, బౌద్ధ మత ప్రతినిధి రత్నం, కాకినాడ మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ అలియాస్ గున్ని, తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు.సభలో నిర్వహించిన సంగీత విభావరిలో సినీ నేపథ్య గాయని లావణ్య, అంధ విద్యార్థినులు, మరియు ఎ.ఉమ బృందం ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి.ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎవివి. సత్యనారాయణ, ఎన్టీవీ వర్మ, స్వర్ణలత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సేవల ఆధునికరణకు 5000 కోట్లు

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు/ఢిల్లీ, ఫిబ్రవరి 11 రాష్ట్రాలలో అగ్నిమాపక సేవల విస్తరణ మరియు ఆధునికరణ అవసరాన్ని గుర్తించి 15వ ఆర్థిక సంఘం 5 వేల కోట్ల కేటాయింపులకు సిఫార్సు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడించారు.దేశంలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు ఏర్పరచిన అగ్నిమాపక భద్రత నిబంధనలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు.అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన వివరాల ప్రకారం నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అండ్ రూపొందించిన డేటా ప్రకారం 2023 ఒక్క ఏడాదిలోనే హైదరాబాదులోనే దేశంలో మొత్తం 7,054 అగ్నిప్రమాదాలు నమోదవ్వగా 6,891 మంది మరణించారు, 284 మంది గాయపడ్డారు. అయితే,అగ్ని ప్రమాదాల నివారణ,భద్రతాచార్యలు అనేవి పూర్తిగా రాష్ట్రాలకు సంబంధించిన అంశం అని, విధానపరమైన విషయాలలో సలహాలు, మద్దతు ఇవ్వడం వరకే కేంద్ర ప్రభుత్వం పాత్ర పోషిస్తుందని అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తుగా తీసుకుంటున్న చర్యలు, ముఖ్యంగా ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక యూనిట్లలో అగ్నిమాపక భద్రత నిబంధనలపై జరిగిన సమీక్ష వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు.బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ 2016లో “నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా “ని ప్రచురించిందని చెప్పిన మంత్రి ఇందులో భవనాలలో పొగ నిర్వహణ,విద్యుత్తు, అగ్ని ప్రమాద నివారణ సామగ్రి, భవన నిర్వహణ వ్యవస్థ, సెన్సార్లకు సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.రక్షణ కోసం నిబంధనలను ప్రమాణాలను స్పష్టంగా ఇందులో సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా నాగపూర్ లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ లో సబ్ ఫైర్ ఆఫీసర్లు, స్టేషన్ ఆఫీసర్లు మరియు డివిజనల్ ఆఫీసర్లకు అగ్నిమాపక రక్షణలో ఆధునిక పద్ధతులపై క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.నాగపూర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఫైర్ ఇంజనీరింగ్ సైన్స్ లో నాలుగు సంవత్సరాల బీటెక్ డిగ్రీ ప్రోగ్రాం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.గత ఐదు సంవత్సరాల్లో నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నాగపూర్ లో మొత్తం 4,049 ఫైర్ సర్వీస్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు,329 బిటెక్ ఇంజనీర్లు ఇక్కడినుంచి తయారైనట్లు మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అగ్నిమాపక సేవలు విస్తరణ మరియు ఆధునీకరణ కోసం ఒక పథకాన్ని కూడా ప్రారంభించినట్లు చెప్పిన కేంద్ర మంత్రి ఈ పథకంలో కొత్త అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు, రాష్ట్ర శిక్షణా కేంద్రాల బలోపేతం,అగ్నిమాపక కేంద్రాలలో సాంకేతికత అప్ గ్రేడ్ చేయడం వంటి అంశాలు ఉన్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి తెలియచేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్.. జిల్లా ఎస్పీ..



దేవరకద్ర ఫిబ్రవరి 11 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వారు సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్ల గురించి అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు నాయకులు పూర్తిగా సహకారం అందించాలని వారు కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి వచ్చేవారికి పూర్తిగా సహకారం అందించాలని వారు కోరారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్ సేవేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలీస్ కేంద్రాలను వారు సందర్శించారు. అక్కడ ఉన్న అంగన్వాడి ఉపాధ్యాయులను అలాగే బిఎల్ఓ లను ప్రజలకు ఓటర్ స్లిప్పులు సందర్భంగా అందజేశారా లేదా అని మధుసూదన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎన్నికల అధికారి రాంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపిక, ఆర్ఐ శరత్ నాయక్, సిబ్బంది వారు పాల్గొన్నారు.

## అర్చరీలో పట్వారీగూడెం యువతి సంచలనం: సీఎం కప్‌లో లోహిత శ్రీకి స్వర్ణం...

### లోహిత శ్రీని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్....




అశ్వరావుపేట ఆర్సి / ఫిబ్రవరి11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వేదికగా జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ అర్చరీ పోటీల్లో దమ్మపేట మండలం పట్వారీగూడెం గ్రామానికి చెందిన కనకం లోహిత శ్రీ అద్భుత విజయాన్ని సాధించారు. మహిళల రికర్వ్ విభాగంలో తన గురి తప్పని అస్త్రాలతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి ఆమె బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన లోహిత శ్రీ, క్రమశిక్షణతో కూడిన సాధనతో జిల్లా స్థాయి పోటీల్లో అగ్రస్థానంలో నిలవడం పట్ల క్రీడాకారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయంతో ఆమె రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. పట్వారీగూడెం గ్రామం పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టిన లోహిత శ్రీని పలువురు ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన పాఠశాల విద్యార్థులు..



దేవరకద్ర ఫిబ్రవరి 11 మండల పరిధిలోనికాకతీయ మోడల్ హై స్కూల్ నుంచి బుధవారం ఫీల్డ్ ట్రిప్పు లో భాగంగా ఓబులాయిపల్లి దగ్గర గల వృద్ధాశ్రమం సందర్శనలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అక్కడ ఉన్న వృద్ధులను పరామర్శించి, వారి అనుభవాల ద్వారా వృద్ధాప్యంలోని తల్లిదండ్రులు వారి పిల్లల నుంచి ఏం ఆశిస్తారో, వారికి దూరంగా ఉంటూ ఎలాంటి మానసిక క్షోభను అనుభవిస్తున్నారో కాకతీయ పాఠశాల విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో,



వృద్ధులకు ఎలాంటి సేవలు చేయాలో, వారి ప్రేమ అనురాగాలు ఎలా పొందాలో, మొదలైన విషయాలను నేర్చుకున్నారు. వృద్ధాశ్రమ సందర్శనలో భాగంగా కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి ఆదేశాలతో ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా పాఠశాల తరపున వృద్ధులకు ఫలహారాలు పంపిణీ చేస్తూ, వారి ఆరోగ్యం బాగుండాలని ఆశించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర ఫిబ్రవరి11 : నియోజకవర్గంలో బుధవారము మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మున్సిపాలిటీలో కేంద్రాల్లో జరుగుతున్న ఎన్నికల సరళి ని అక్కడున్న కార్యకర్తలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని గోపులాపురం, మీనిగొని పల్లి, చౌదర్పల్లి గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ ఓట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్



(జోగులాంబ గద్వాల ఫిబ్రవరి 11 గద్వాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 03 పిజెపి కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లొ అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని .ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా అక్షయ్ ఫౌండేషన్



కాకినాడ జిల్లా పిఠాపురం ఫిబ్రవరి 11పిఠాపురం మండలం నవఖండ్రవాడ గ్రామానికి చెందిన వేమగిరి సత్తిబాబు అనారోగ్యంతో కాకినాడ గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సత్తిబాబును పరామర్శించి. ఆర్థికంగా వెనకబడి ఉన్నారని తెలిసి ఆ కుటుంబానికి అండగా నిలబడి వారికీ మనోధైర్యం చెప్పి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అండగా ఉంటామని అక్షయ్ ఫౌండేషన్ చైర్మన్ ముదర సోమరాజు తెలిపారు. మన ఊరు మనందరి బాధ్యత వారందరి సహకారంతో అక్షయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల రైస్,నిత్యావసర సరుకులు మరియు ఫ్రూట్స్ అంద జేశారు.ఆర్థిక సహాయ సహకారాలు అందించిన చిత్రాడ గ్రామ విఆర్ఓ బి. పార్వతీ కి నవఖండ్రవాడ సర్పంచ్ బళ్ల రజనీ వాణి సురేష్ కి అక్షయ్ ఫౌండేషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మనందరి బాధ్యత సభ్యులు మాకా శ్రీను,సిద్ధాంతపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండలో పలు సమస్యలు రిష్కరించాలని .ఈ ఓ ఆర్డి డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



.యాడికి మండలం ఫిబ్రవరి 11: యాడికి మండల కేంద్రం లాలప్ప కాలనీలో ఎల్ఐసి రమణ ఇంటిదగ్గర ఇంటిదర కాలువ తగ్గుబడిపోయి కాలవలో నీరు అంతా రోడ్డుపైకి వస్తుంది. కాల్వ కొద్దిగా ఎత్తు పెంచి మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాము గౌతమి స్కూల్ దగ్గర కూడా ఇదే పరిస్థితి ఉంది. కాలువ




నిండిపోయి రోడ్డు పైకి నీరు వచ్చి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఇక్కడ ఉన్న శివాలయంలో నుంచి వచ్చే నీరు రోడ్డు పైకి వస్తుంది. ఈ నీరుకు ఒక పైపు అమర్చి నీరు రోడ్డుపై రాకుండా కాలువ ఎత్తు పెంచి మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాము కాలువల శుభ్రపరిచిన తర్వాత ఆ చెత్తను తొందరగా ఎత్తివేయాలని లేదంటే ఆ చెత్త మరీ కాలువలో పడి నిండిపోతుంది వీటిని దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాము పై సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే పురస్కరించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుంట బాలు అధికార ప్రతినిధి చిటికెల చిరంజీవి నాగరాజు మాదిగ. తదితరులు పాల్గొనడం అయినది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన ఉమామహేశ్వర నాయుడు




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివలింగ రెడ్డి అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదిని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్యనిర్వా కార్యదర్శి తలారి సత్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మయ్య, ముద్దినాయనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రనాయక్, భాస్కర్ రెడ్డి, పైడిపాటి రాము, ఆదిమూలం మంజు,జయరామ్ రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## బోగాపురంముంజేరు రైతుల భూమి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కర్రోతు బంగార్రాజు



భోగాపురం 2026 ఫిబ్రవరి 11:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హోం శాఖ మంత్రిలును మరియు విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రిలును ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలు మరియు ప్రజా సమస్యలను మంత్రిలును దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భోగాపురం మరియు ముంజేరు గ్రామాల రైతులు భూముల సమస్యల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, రైతుల హక్కులను పరిరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్న బంగార్రాజు, ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. మంత్రిలు కూడా సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మూరు శుభోషనరావు, నాయకులు పడాల శ్రీనివాసరావు, మాత నవీన్, పల్లా రాంబాబు, బొడ్డా హరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఏడాది మరింత వైభవంగా గుణదల మేరీ మాత ఉత్సవాలు జరిపించేందుకు కృషి చేస్తాం

### ఎంపీ కేశినేని శివనాథ్
### ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ 11 ఫిబ్రవరి 2026:విజయవాడ : తమిళనాడు







వేళాంగిణి మేరీమాత ఉత్సవాల తరహాలో వచ్చే ఏడాది మరింత వైభవంగా, విజయవాడ నగర శోభ మరింత పెరిగే విధంగా గుణదల మేరీమాత ఉత్సవాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. దేశవిదేశాల్లో గుణదల మేరీమాత ఉత్సవాల గురించి చెప్పుకునే విధంగా మరిన్నీ వసతులు, సదుపాయాలు కల్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ది చేస్తామన్నారు. దక్షిణ భారత దేశంలోనే ప్రముఖ క్రైస్తవ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుణదల మేరీమాత ఉత్సవాల ముగింపు వేడుకలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను బిషప్ తెలగతోటి రాజారావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాదర్ లకు ఎంపీ కేశినేని శివనాథ్ తృణ ధాన్యాలతో కూడిన బహుమతి అందజేశారు. అనంతరం బిషప్, పాదర్ లతో కలిసి మేరీమాత సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి ఏటా సంప్రదాయబద్దంగా నిర్వహించే ఈ ఉత్సవాలలో పాల్గొని మేరీమాత ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విజయవాడకు గుణదల మేరీమాత ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకమంటూ. మేరీమాత ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా యంత్రాంగం చక్కటి ఏర్పాట్లు చేశారని అభినందించారు. దేశంలో ఎంతో పేరుగాంచిన క్రైస్తవ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ది గాంచిన గుణదల మేరీమాత దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల నీరాజనాలు అందుకుంటూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనటానికి ముందుగా మేరీమాత ఆశీస్సులు అందుకోవటం ఎంతో సంతోషంగా వుందన్నారు. మేరీమాత దివ్య ఆశీస్సులతో ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ

ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికార్ జనరల్ రెక్టర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ గుణదల పుణ్యక్షేత్రం ఏలేటి విలియ్ జయరాజు, గుణదల చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.విజయరాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఊర్ల మోహన్ రావు, టిడిపి క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి చరణ్ , ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి,టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ దయ్యాల శిరీష గాంధీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పర్వతనేని రత్నశ్రీ, టిడిపి 2వ డివిజన్ ప్రెసిడెంట్ దాసరి గాబ్రియేల్,సెక్రటరీ సుగసాని కృష్ణప్రసాద్, టిడిపి 5వ డివిజన్ మాజీ ప్రెసిడెంట్ దేవానంద్, టిడిపి 7వ డివిజన్ అధ్యక్షుడు పటమట సతీష్ చంద్ర, ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు మానికొండ శ్రీధర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 20 నెలల్లో కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ పాలన చేసింది సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ ప్రతినిధి 11 ఫిబ్రవరి 202690% సూపర్ సిక్స్ హామీలు అమలు ప్రజల్లో పూర్తి సంతృప్తి, స్వర్ణాంధ్ర విజన్ 2047 లో అభివృద్ధి దిశగా దృఢ సంకల్పం

విజయవాడ సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం నందు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి బొండా ఉమా మాట్లాడుతూ 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కూటమి ప్రభుత్వ విజయాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు, చేబుల్లో కూడా ఆర్థిక సంక్షోభంలో కూడా ఈ 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించింది అని, సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం సుపరిపాలనే ధ్యేయంగా పతనం నుండి ప్రగతివైపు రాష్ట్ర పుర నిర్మాణం కోసం నాయుడు ముఖ్యమంత్రి వారిలో నారా చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవంతో అనునిత్యం పని చేసి హాయ్ సంతృప్తి కల స్థాయికి తీసుకొని వచ్చారని తెలియజేశారు...

ఈ 20 నెలల కాలంలో అనేక సవాళ్లను అధిగమించి ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పునరుద్ధరణతో ప్రజల ఆశలు నెరవేరుస్తూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో తలసరి ఆదాయం 55 లక్షల పెంపునకు బాటలు వేస్తుంది బాటలు వేస్తుంది అని, ఈ 20 నెలల కాలంలో సూపర్ సెక్స్ హామీలలో 90 శాతం నెరవేర్చింది అని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో 80 శాతం హామీలను కూడా నెరవేర్ లేకపోయిందని విమర్శించారు...



సూపర్ సెక్స్ సూపర్ హిట్ అని ప్రజలందరూ అనుకుంటున్నారని తల్లికి వందనం పథకం 10,090 కొట్లు నేరుగా ఆడపడుచుల ఖాతాలలో జమ అయ్యాయని, 67.27 లక్షల మంది విద్యార్థులకు సహాయం చేశామని తెలిపారు. శ్రీ శక్తి పథకం ద్వారా ఐదు కోట్లకు పైగా మహిళా సోదరీమణులు ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని రూ. 1,513 కొట్ల ఖర్చు ఈ పథకం ద్వారా చేశామని, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 3.64 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, అన్నదాత సుభిక్షం కోసం 46 లక్షల మంది రైతులకు రెండు విడతలుగా రూ. 6,310 కోట్లు జమ చేశామని, మెగా డీఎస్సీ ప్రకటించి ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని 15,941 టీచర్ పోస్టు భర్తీ చేశామని, 5757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అని అన్నారు.

21 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొని వచ్చామని 25 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని, ్రా-4 పథకం ద్వారా 10 లక్షల మంది మహిళలకు 50 వేల నుండి 2 లక్షల వరకు లబ్ధి చేకూర్చామని, ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రతినెల 63 లక్షల మంది కి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, ఇప్పటివరకు 58,654 కోట్ల రూపాయలు వ్యయం చేశామని దేశంలో అత్యధిక మొత్తంలో ఇంతమందికి పెన్షన్లు ఇస్తున్నటువంటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించిందని తెలియజేశారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇతనే అవకాశం దివ్యాంగులు రాష్ట్రంలో ఎక్కడైనా పెన్షన్ తీసుకునే అవకాశం, మత్స్యకార సేవ పథకం ద్వారా ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున 1.25 లక్షల మందికి 250 కోట్ల రూపాయలు జమ, నాయి బ్రాహ్మణులకు నెలకు 25 వేలు జూనియర్ లాయర్లకు నెలకు 10 వేల గౌరవ వేతనం చెల్లిస్తున్నామని.

నేతన్నలకు ఉచిత విద్యుత్ మరమకాలకు నెలకు 200 యూనిట్లు వరకు ఉచితం, గీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించి స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా ఏడాదికి 15 వేల రూపాయలు ఇప్పటికీ 430 కోట్లు జమ చేశామని ఈ 2.90 లక్షల మంది ఆటో కార్మికులకు లబ్ధి చేకూరిందని, అన్నా క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 205 అన్నా క్యాంటీన్లు ఇప్పటివరకు 7.50 కోట్ల మంది భోజనం చేశారని. ఎస్సి వర్గీకరణ చేసి వివాదాలకు దారి ఇవ్వకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేశామని తెలిపారు. 8427 మంది పాస్టర్లకు నెలకు 5000 వేల రూపాయలు గౌరవ వేతనం, ఇమాములకు నెలకు పదివేల చొప్పున, మౌజనులకు నెలకు 5000 చొప్పున, అర్చకులకు నెలకు 15 వేల చొప్పున వేతనం చెల్లిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మరమ్మత్తులు 1000 కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మత్తులు, 3000 వేలకోట్లతో కొత్త దారుల నిర్మాణం తల్లి పండుగ ద్వారా గ్రామాలలో 4000 కిలోమీటర్ల రోడ్లు, రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ రెవిన్యూ సంస్కరణలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా ఒకే రోజు 13,326 గ్రామసభలు పెట్టి 3000 వేల పనులకు శ్రీకారం చుట్టామని 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశామని, విద్యా రంగంలో భారీ సంస్కరణలు చేపట్టి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ ఏర్పాటు చేసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనం సరఫరా చేస్తున్నామని, సర్వేపల్లి రాధాకృష్ణ కిడ్స్ పంపిణీ, టీచర్ల బదిలీ పారదర్శకంగా చేసి పాఠశాలలలో మౌలిక వసతుల ను పెంపొందించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి గెట్స్ ఫౌండేషన్ టాటా ఫౌండేషన్ల సౌజన్యంతో సంజీవని ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య బీమా కల్పించామని తెలిపారు, విద్యుత్ రంగంలో మునుపెన్నడు లేనటువంటి విధముగా యూనిట్ కు 13 పైసలు చార్జీలు తగ్గించామని ఇప్పటికీ ప్రభుత్వం 4490 కోట్ల బకాయిల భారం భరిస్తుందని తెలిపారు.

అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేశామని, బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు అందిస్తున్నామని, చంద్రన్న కిట్లు అందిస్తున్నామని, ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో 105 లక్షల టన్నులు చెత్తను తరలించామని తెలియజేశారు. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసి యువ పారిశ్రామికవేత్తల ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు, విశాఖలో 15 మిలియన్ డాలర్లతో గూగుల్-ాх డేటా సెంటర్లను నెలకొల్పుతున్నామని, అమరావతిలో ప్రతిష్టాత్మకంగా క్వాంటం వ్యాలీ నెలకొల్పుతున్నామని, త్వరలో అమరావతిలో రిలయన్స్ డేటా సెంటర్, టీసీస్ కూడా ప్రారంభమవుతున్నాయని తెలిపారు. 20 కి పైగా దేవాలయాల్లో నిత్య అన్నదానం చేపడుతున్నామని, పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలను కేటాయిస్తున్నామని, వచ్చే ఉగాది కి 3 లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు చేపడుతున్నామని, ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తున్నామని అని అన్నారు. ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వం స్వర్ణాంధ్రను సాధించే కూటమి ప్రభుత్వంగా భావిస్తున్నారని , రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో ఇచ్చినటువంటి హామీలే కాక ఆంధ్రప్రదేశ్ను ప్రగతి పథంలో నడిపించి ప్రజలకు అభివృద్ధి సంక్షేమం సమపాలనలో అందే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సెంట్రల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ని పరామర్శించిన ఉమామహేశ్వరనాయుడు...




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం మున్సిపాలిటీకి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ పరమేశ్వరప్ప అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు మరియు జిల్లా కార్యనిర్వా కార్యదర్శి తలారి సత్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మయ్య, ముద్దినాయనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రనాయక్, భాస్కర్ రెడ్డి, పైడిపాటి రాము, ఆదిమూలం మంజు,జయరామ్ రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గాయపడ్డ మున్సిపల్ ఉద్యోగి ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11:కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగి ఫక్రుద్దీన్ ప్రమాదవశాత్తు 10-02-2026 నిన్నటి రోజున బైకు యాక్సిడెంట్లో గాయపడ్డాడు, విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్,హాస్పిటల్ వెళ్లి ఆయన్ని ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదం వివరాలు తెలుసుకొని వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.

## బంగ్లాదేశ్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



ఢాకా : బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు ఫిబ్రవరి 12 జరగనున్నాయి. 2024 ఆగస్టులో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆదేశాలకు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో దాదాపు 15 వందల మంది చనిపోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయారు. ఆ తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. దాదాపు సంవత్సరన్నర తర్వాత బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 50 శాతం పోలింగ్ బూత్‌ల వద్ద ఘర్షణలు జరిగే అవకాశం ఉంది. దీంతో పోలీసులు పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే ఆ దేశ రాజధాని ఢాకాలో పోలీసులు కెమెరాలు ధరించి భారీగా మోహరించారు. దాదాపు 90 శాతం బూత్‌లు సిసిటివిల పర్యవేక్షణలో ఉన్నాయని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ ఎన్నికలు బంగ్లా దేశ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు జరగని విధంగా జరగనున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూసేందుకు భారీస్థాయిలో పోలీసులు మోహరించనున్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించనున్నామని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసుల్ని కోరామని ఎన్నికల కమిషనర్ అబ్దుల్ ఫజల్ మొహమ్మద్ సనావుల్లా తెలిపారు. రాజధాని ఢాకాలో 2,131 పోలింగ్ కేంద్రాల్లో.. 1,614 కేంద్రాలు హై రిస్క్‌గా ఉన్నట్లు గుర్తించామని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బహరుల్ ఆలం అన్నారు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరపడానికి దేశవ్యాప్తంగా దాదాపు 958,000 మంది పోలీసులు మోహరించినట్లు ఎన్నికల కమిషనర్ అబ్దుల్ ఫజల్ పేర్కొన్నారు.

## డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలకు నిధుల నిలిపివేత : ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాల ఆరోగ్య భద్రత సహా ఇతర ప్రాజెక్టులకు నిధులను నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. నిధులను కోల్పోకుండా ఉండేందుకు ఆయా దేశాలు ఏవైనా చర్యలు తీసుకోవాలా లేదా అనే దానితో సహా ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు విడుదల కావాల్సి ఉంది. గతవారం న్యూయార్క్ పోస్ట్ మొదటిసారి వార్తను వెల్లడించిన నివేదిక ప్రకారం.. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మరియు యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లకు 5.1బిలియన్ డాలర్లకు పైగా గ్రాంట్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు నిర్వహణ మరియు బడ్జెట్ కార్యాలయ అధికారి మీడియాకి తెలిపారు. నగదు కోతలపై చర్చించడానికి అధికారం లేనందున ఆ అధికారి పేరు వెల్లడించేందుకు నిరాకరించారు. కాలిఫోర్నియా, కొలరాడో, ఇల్లినాయిస్ మరియు మిన్నెసోటాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ అధికారి తెలిపారు. ఈ ప్రణాళికపై వైట్‌హౌస్ నుండి తమకు ఎటువంటి సమాచారం అందలేదని నాలుగు రాష్ట్రాల గవర్నర్ల కార్యాలయాలు మంగళవారం తెలిపాయి. తనకు ఇష్టంలేని కొన్ని రాష్ట్రాలను రాజకీయపరంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు ట్రంప్‌యంత్రాంగం పదేపదే యత్నిస్తోందని ఇల్లినాయిస్ గవర్నర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈచర్య తప్పు మరియు చట్టవిరుద్ధమని, తమ ప్రజల హక్కుల కోసం పోరాడతామని ఇల్లినాయిస్ పేర్కొంది.

## మహా శివరాత్రికి 2243 ప్రత్యేక బస్సులు



హైదరాబాద్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరమైన అసౌకర్యం కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2243 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి కాగా, ఈనెల 14 నుంచి 16వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపనుంది. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71తో పాటు రాష్ట్రంలోని కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14నుంచి 16తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15 వతేది నుంచి 17 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డ్ లను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ విసి అండ్ ఎండీ వైవీఎస్ నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తోంది. 43 శైవ క్షేత్రాలకు 2243 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత శివరాత్రి కన్నా ఈ సారి 208 బస్సులను అదనంగా సంస్థ నడపనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు రాష్ట్రంలో ప్రయాణానికి ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. శుభ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని,టికెట్ల బుకింగ్ మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000,040-23450033లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## పోలింగ్ ఆపేస్తా.. బూత్‌లోకి దూసుకెళ్లిన జగ్గారెడ్డి

సంగారెడ్డి: సంగారెడ్డి మున్సిపాలిటీ 34వార్డులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఐ కాంగ్రెస్ అభ్యర్థి చొక్కాను పట్టుకున్నారన్న సమాచారంతో పోలింగ్ బూత్‌కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. పోలింగ్ ఆపేస్తానంటూ బూత్‌లోకి దూసుకెళ్లారు. పోలీసులపై జగ్గారెడ్డి బూతు పురాణం అందుకున్నారు. తన కాలర్ పట్టుకున్నారంటూ సీఐపై కాంగ్రెస్ అభ్యర్థి ఆరోపిస్తున్నారు. పోలీసులు, జగ్గారెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఘటనా స్థలానికి కాంగ్రెస్ నాయకులు భారీగా చేరుకుంటున్నారు. సీఐ శివకుమార్ ఇక్కడకు రావాలని పోలీసులతో జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం చేయడానికే సీఐ వచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రిగ్గింగ్‌కు పూర్తిగా సపోర్ట్ చేశారని మండిపడ్డారు. వార్డులో ఎన్నికలు రద్దు చేయాలంటూ జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు మున్సిపాలిటీల్లో ఉద్రిక్తత చోటుచేసుకున్నాయి. పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. భౌతిక దాడులకు కూడా దిగారు. మహబూబాబాద్ 14వ వార్డులో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి చేయి చేసుకున్నారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ డబ్బులు పంపిణీ చేస్తున్నారంటూ.. స్థానికుల సమాచారంతో పోలింగ్ కేంద్రం వద్దకు పోలీసులు చేరుకున్నారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి అనుచరులు డబ్బులు వదిలేసి పరారీ అయ్యారు. లక్షకు పైగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# బంగ్లాకు పరీక్షా సమయం



ఏళ్లతరబడి విద్యార్థి ఉద్యమం ధాటికి మాజీ ప్రధాని షేక్ హసీనా అధికారాన్నీ, దేశాన్నీ వదిలిపెట్టిన నాటినుంచి రాజకీయ, సామాజిక అస్థిరతతో కూరుకుపోయిన బంగ్లాదేశ్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు అయిన మహ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఉన్న వైషమ్యాలను మరింత పెంచి పోషించింది. జవాబుదారీతనం లేని అధికారంతో ఆయన తీసుకుంటున్న పరస నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమై, తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిళ్లు పెరగటంతో ఇవి తప్పనిసరి అయ్యాయి. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్ ఆధ్వర్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) గెలుపుతథ్యంగా కనబడుతోంది. గత ఎన్నికలకూ, ప్రస్తుత ఎన్నికలకూ కొట్టొచ్చే తేడా కనబడుతున్న తేడా.. పదిహేనేళ్లపాటు దేశాన్నేలిన షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌పై నిషేధం విధించటంతో ఆ పార్టీ జాడలేదు. పాకిస్తాన్ నుంచి విడివడి 1971లో స్వతంత్ర ప్రయాణం ప్రారంభించినినాటి నుంచి బంగ్లాదేశ్‌కు ఆటుపోట్లు తప్పడం లేదు. సైనిక కుట్రలు, మత ఛాందసవాదం పరా మామూలైన పాకిస్తాన్ బీడ దానికి కూడా అంటి, ఆటుపోట్లు ఎదుర్కొంటూనే ఉంది. 17 కోట్ల 30 లక్షల జనాభాతో ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉన్న బంగ్లా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రశంసిస్తూ ఉండేవి. అదే జరుగుంటే హసీనా పదవికి ముప్పు వచ్చి ఉండేది కాదు. కానీ ఆర్థిక అసమానతలకు తోడు పేదరికం, అవినీతి, కక్షసాధింపు అమెను దెబ్బతీశాయి. 2022 నుంచి బంగ్లా ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ నుంచి వందలకోట్ల డాలర్ల రుణాలు తీసు కొస్తున్నా మారిందేమీ లేదు. ఆ డబ్బంతా పాలకపార్టీని ఆశ్రయించుకున్నవారి జేబుల్లోకి పోయింది. అధిక ధరలు, ఉపాధిలేమి సగటు మధ్యతరగతి, దిగువతరగతి కుటుంబా లను తీవ్రంగా దెబ్బతీశాయి. బీఎన్‌పీ విజేతగా నిలుస్తుందని సర్వేలు చెబుతున్నా ఆ పార్టీకి అంత మంచి పేరేమీ లేదు. తూర్పు పాకిస్తాన్‌గా ఉన్నకాలంలో అప్పటి పాక్ పాలకులు తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడినా, అనంతరకాలంలో అధికారంలోకొచ్చిన బీఎన్‌పీ ఆ దేశంతో అంట కాగిందని, అవినీతిలో కూరుకుపోయిందని జనం గుర్తు చేసుకుంటున్నారు. అందుకే రెహ్మాన్ కొత్త బాణీ అందుకుని అన్ని సభల్లోనూ గత తప్పులకు క్షమాపణ కోరుతున్నారు. 1971 విముక్తి పోరాటంలోనూ, 2024 ప్రజాస్వామ్య ఉద్యమంలోనూ మరణించిన వారికి నివాళులర్పిస్తున్నారు. బీఎన్‌పీ మాదిరే పాకిస్తాన్ అనుకూల పార్టీగా పేరున్న జమాతే ఇస్లామీ(జేఈఐ)కు ఉన్న అనుకూలాంశమల్లా ఆ పార్టీ ఎప్పుడూ అధికారంలో లేకపోవ టమే! మహిళల హక్కుల విషయంలో ఆ పార్టీది ఛాందసవాద ధోరణి. దీన్ని బీఎన్‌పీ తనకు అనుకూలంగా మలుచుకుని, తమ పాలనలో లింగవివక్ష ఉండబోదంటోంది. అయితే యూనస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందువులపై పెరిగిన దాడుల్ని తామే దృఢంగా ఎదిరించి, రక్షణగా నిలిచామని జేఈఐ చెప్పుకుంటోంది. కానీ ఆ దాడులు ఆగింది లేదు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక అవి మరింత ఎక్కువయ్యాయి. మంగళవారం హిందూ వ్యాపారి సుసేన్ చంద్ర సర్కార్‌ను ఆయన దుకాణంలోనే దుండగులు కాల్చిచంపారు. బంగ్లాలో ఎవరు పాలకులైనా చైనా, పాకిస్తాన్‌ల ప్రభావం దండిగానే ఉంటుంది. బీఎన్‌పీ ఈ విషయంలో బాహాటంగానే ఏమీ చెప్పకపోయినా, జేఈఐ తన పాక్ అనుకూలతను చాటుకోవటంతో పాటు ఇటీవల చైనా దౌత్యవేత్తలతో భేటీ అయింది. విషాదమేమంటే, హసీనాను పదవీచ్యుతురాలిని చేయటంలో కీలకపాత్ర పోషించిన జెన్ జీ తరానికి ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థుల నాయకత్వంలోని నేషనల్ సిటిజెన్ పార్టీకి ఆశించినంత మద్దతు లభిస్తున్న దాఖలా లేదు. నిరుడు తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులతో పాటు 30 రాజకీయ పార్టీలు పాల్గొన సదస్సు ఆమోదించిన 'జూలై ఛార్టర్'పై కూడా గురువారం రిఫరెండమ్ జరగబోతోంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చేందుకే, చరిత్ర వక్రీకరించేందుకే దీన్ని తీసుకొచ్చారని వామపక్షాల విమర్శ. మొత్తానికి బంగ్లాదేశ్ భవితవ్యం ఎలా ఉండబోతున్నదో ఈ ఎన్నికలూ, రిఫరెండమ్ తేల్చబోతున్నాయి.

# రక్షణకు ప్రాధాన్యం, వికాసానికి పరీక్ష

బడ్జెట్‌లో అంకెల గారడీలు, రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నా.. మంచీ చెడులను నిరంతరం విశ్లేషించుకుంటూ, అవసరమైన చోట మార్పులను స్వాగతిస్తూ, ఆచరణలను ఉన్నతంగా మార్చుకుంటూ ముందుకు సాగిపోవాల్సిందే. ఈ బడ్జెట్‌లో గత ఏడాదితో పోలిస్తే రక్షణ రంగానికి 15% కేటాయింపులు పెంచడం పట్ల 'ఆపరేషన్ సిందూర్' ప్రాముఖ్యతను గుర్తిస్తూ చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు స్వీట్ వార్నింగ్‌గా చెప్పవచ్చు.. నవ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలను సమకూర్చుకునే క్రమంలో సైనిక ఆధునీకరణ అవసరమే.. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 'నేషన్ ఫస్ట్' అనే నినాదాన్ని మరోసారి వెల్లడించింది. మనం బలంగా ఉండడం అనేది యుద్ధం చేయడానికా..? యుద్ధం ఆపడానికా..? అనేది కాలమే నిర్ణయిస్తుంది. అంతరిక్ష పరిజ్ఞాన పద్ధతో భవిష్యత్తులో ఇస్రో చేసే మానవ సహిత యాత్రలకు, రోదసీ కేంద్ర నిర్మాణానికి అనుకూలంగా పెట్టిన బడ్జెట్ కొంతవరకు మన సాంకేతిక అభివృద్ధిలో భాగమనే చెప్పవచ్చు..





### విద్యకు కేటాయింపులు నిరాశాజనకం!

వైద్య రంగానికి కృత్రిమ మేధను అనువర్తిస్తూ బడ్జెట్ ప్రతిపాదన స్వాగతించదగినదే.. కానీ ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం విద్య మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తి ఈ బడ్జెట్‌లో పెద్దగా కనిపించలేదనే చెప్పవచ్చు.. స్టెమ్ రంగాల్లో చదువుకునే విద్యార్థినుల దృష్ట్యా జిల్లాకు ఓ వసతిగృహం ప్రకటన 'బాలికా విద్య' ప్రాముఖ్యతను గట్టిగానే సమాజానికి చెప్పింది. ఐయిూ ఫార్మా శక్తిగా భారత్ ఎదగాలనే ఆలోచన మంచిదే.. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీ పిస్తున్న వేళ 'కొంత రాజకీయ చతురతతో' కూడిన బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు అర్థమవుతుంది. జనాకర్షక పథకాల ప్రకటనలకు దూరమైనప్పటికీ.. దీర్ఘకాలిక పురోగతి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి, తయారీ రంగంలో ఉద్యోగాల సృష్టికి అధిక ప్రాధాన్యం ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. మూలధన వ్యయానికి 12.22 లక్షల కోట్లు కేటాయించడం, టాక్స్ ఇయర్ విధానం ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమలు వంటివి ఆహ్వానించదగ్గ పరిణామాలే..

### రేర్ ఎర్త్ ఖనిజాలపై ప్రత్యేక దృష్టి..

ప్రపంచంలోని రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వలో 8 శాతం భారత్‌లో ఉన్నట్లు అంచనా. ఇప్పటివరకూ వీటిని తవ్వి తీసే ప్రాసెసింగ్ మన దగ్గర లేదు. దీనికై బడ్జెట్‌లో 'ప్రత్యేక' చొరవ ఉండడం ఓ మంచి పరిణామం. సెమీ కండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనాలు, కర్బనాన్ని భూగర్భంలో నిలువ చేసే పరిజ్ఞానాలకు ప్రాధాన్యత ఇవ్వడం భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశమే.. పరిశ్రమలతో విద్య అనుసంధానం 'యూనివర్సిటీ టౌన్ షిప్స్' ఆచరణలో ఎంత మాత్రం రాణిస్తుందో వేచి చూడాల్సిందే.. దివ్యాంగజన్ కౌశల్ యోజన.. కృత్రిమ మేధ సాయంతో కృత్రిమ అవయవాల తయారీని ప్రోత్సహించడం మానవీయ కోణమే. భారత్ నుంచి అంతర్జాతీయంగా డేటా సెంటర్ సర్వీసులను అందించే విదేశీ సంస్థలకు 20 ఏళ్ల పాటు పన్ను విరామం ప్రకటించడంలో భిన్న స్వరాల కార్పొరేట్ రాజకీయ వ్యూహాల మిశ్రమ స్పందనలు వినిపిస్తున్నాయి. ఛాంపియన్ ఎస్ఎంఎస్ఎంఈలు కోసం ప్రత్యేక కార్యచరణ ప్రవేశ పెట్టడం.. కొంతమేరకు సూక్ష్మ, మధ్య, చిన్న తరగతి పరిశ్రమలకు ఊతమనే చెప్పవచ్చు.. వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమల రాయితీలు.. భారత్ విస్తార్, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్, జౌళి, క్రీడా సాధనాల ముడిపదార్థాల వంటి రంగాల్లో బడ్జెట్ కేటాయింపు వర్తించదనిపించింది. స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లకు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం 'షీ మార్ట్'ల ఏర్పాటు అభినందనీయం.

### ఆచరణలో నిబద్ధత చూపాలి!

దశాబ్ద కాలంగా మన దేశంలోనే కాక.. ప్రపంచంలో సైతం మోడీ నాయకత్వ ప్రభావ చిహ్నాలు బలంగానే కనిపిస్తున్నాయి. అందుకే వరుసగా మూడోసారి మనదేశంలో మెజారిటీ ప్రజలు ఆయనకే పట్టం కట్టారు. ట్రంప్ సుంకాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక ధోరణులు, ఆధిపత్య అగ్రరాజ్యాల యుద్ధాల కవ్వింపు చర్యలు, పర్యావరణంలో కాలుష్య పెను మార్పుల వంటివి దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 'స్వదేశీ' మంత్రంతో.. అభివృద్ధికి ఊతమిస్తూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో.. ప్రగతి పథంలో అందరినీ కలుపుకొని వెళ్లడం అనే మూడు కర్తవ్యాలతో 2047 లక్ష్యంగా ముందుకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామం అయినప్పటికీ... ఆచరణలో అదే నిబద్ధత, అంకిత భావం రాజకీయాలకు, కుల మత ప్రాంత అంతరాలకు అతీతంగా ఉండాలని ఆశిస్తూ.. వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి భారతంలో మనమంతా జనగణమన పాడుదామని ఆకాంక్షిద్దాం.

# తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు..

'అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేశాడే గంగరాజు' అన్న నానుడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్‌ను చూసిన తెలుగు ప్రజల మనస్సులో అచ్చుగుద్దినట్టుగా ప్రతిబింబిస్తోంది. ఆశలు, హామీలు, మాటల మాయాజాలం మధ్య చివరికి చేతిలో మిగిలిందేమిటంటే.. నిర్లక్ష్యం, వివక్ష, ప్రాంతీయ అన్యాయం. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో దేశ అభివృద్ధి పేరుతో రంగరించిన గణాంకాల మధ్య, రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలు మాత్రం పూర్తిగా అదృశ్యం అయ్యాయి.. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న రాజకీయ వైఖరికి స్పష్టమైన ప్రతిబింబం. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్‌ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకారం లభించలేదు.





### తెలంగాణాను విస్మరించి..

అలాగే 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు.. ఇక ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్, అంతర్గత జల మార్గాలు, సెమీకండక్టర్ల అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు.. సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల అవకాశాలు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో సైతం రాష్ట్రానికి చోటు కల్పించలేదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% అర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది.

### అప్పులతో కట్టుకోవలసిన అమరావతి..

ఇక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించ లేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు నడపాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని సగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు, పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు, రోడ్లు, వంతెనల అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెంటర్ వర్క్స్‌కు) ప్రత్యేక గ్రాంట్‌లో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు.

### అదానికి పారిశ్రామిక లాభాలు..

డేటా సెంటర్ టాక్స్ హాలిడే పేర 2047 వరకూ అదానికి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్‌కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా డైరెక్ట్ ఇన్సెంటివ్ చేకూరనుంది. గంగవరం పోర్ట్, సాగరమాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాత్ వ్యాపారి మిట్టల్ (మెటల్స్)/గ్ ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్, రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు.. రేర్ ఎర్త్ మినరల్స్ (4 రాష్ట్రాలకు ?8,200 కోట్లు) ఆంధ్రాలో అదాని గ్రూప్ (శ్రీకాకుళం)- బీచ్ సాండ్ మినరల్స్ (గార్నెట్, మోనాజైట్) మైనింగ్ అదానీ ఓ సైన్ ఇన్వా జేవీ ద్వారా కార్యకలాపాలు.. ఇంతకుముందు తెలుగు వారి చేతిలో ఉండేది. ఇప్పుడు దీనిని ఆపేశారు.

### రైల్వే బడ్జెట్‌లోనూ..

రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తావనే లేదు.. అయితే ముంబై నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వేసే హై స్పీడ్ రైల్వే నెట్వర్క్‌లో ఆంధ్రప్రదేశ్ కూడా మధ్యలో ఉంది కాబట్టి బడ్జెట్ కేటాయింపుల్లో ఉంది. ఇక బుల్లెట్ ట్రైన్, ముంబై-అహ్మదాబాద్, ఢిల్లీ-వారణాసి, చెన్నై- మైసూరు మాత్రమే ప్రస్తావించారు..వారి సొంత రాష్ట్రాలకు 15 వేల కోట్ల రూపాయలు పైగా పెంచారు.. ఇక విశాఖ, హైదరాబాద్ విజయవాడ ప్రాజెక్టుల ఊసే లేదు.. తెలంగాణకు ఒక జాతీయ హోదా ప్రాజెక్టు గత 12 ఏళ్లలో కేటాయించలేదు. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ యువత పారిశ్రామిక మార్పుకు కూడా ఉపయోగం లేదు. స్పెషల్ స్టేటస్, ఇండస్ట్రియల్ ప్యాకేజీలు లేవు. అదాని, మెటల్స్ వంటి పెద్ద కార్పొరేట్లకు మాత్రమే పరోక్ష ఇన్సెంటివ్స్..

# మూడు గంటల్లో ఆ కంటెంట్ తొలగించాల్సిందే..
# ఎస్ఎం సంస్థలకు కేంద్రం ఆదేశాలు



అసభ్యకర, అభ్యంతరకర ఏఐ, డీప్‌ఫేక్ కంటెంట్ విషయంలో సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై అలాంటి కంటెంట్‌ను మూడు గంటల్లోగా తొలగించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకరం అని గుర్తించి, ఫిర్యాదు చేసిన కంటెంట్‌ను మూడు గంటల్లోగా తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకునేలా తాజాగా చట్టంలో మార్పులు చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. ఇప్పుడు మాత్రం మూడు గంటలకే పరిమితం చేసింది. ఐటీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ 2021కు తాజాగా మార్పులు చేస్తూ కేంద్రం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫామ్స్ అన్నింటిపై వచ్చే అభ్యంతరకర ఏఐ జనరేటెడ్, డీప్‌ఫేక్, అల్టర్డ్ వీడియోలు, ఇమేజెస్, ఆడియోలను మూడు గంటల్లో తొలగించాలి. అది ఆడియో అయినా, లేదా విజువల్ అయినా లేదా ఆడియో-విజువల్ అయినా చర్యలు తీసుకోవాలి. ఈ కంటెంట్‌కు సంబంధించి ప్రజల్లో విశ్వాసం పెంచే, ఎడ్యుకేషనల్, క్రియేటివ్, డిజైన్ వర్క్‌తో కూడిన ఎడిటెడ్, ఇంప్రూవైజ్డ్ కంటెంట్‌కు మాత్రం మినహాయింపు ఉంటుంది. ఒక కంటెంట్ ఏదైనా ఏఐ జనరేటెడ్ లేదా ఫేక్ అయితే దానిపై ఆ విషయాన్ని ఎస్ఎంలు వెల్లడించాలి. అంటే కంటెంట్‌పై ఏఐ అని వచ్చేలా చూడాలి. అలాగే ఏదైనా కంటెంట్ వినియోగదారులు అప్‌లోడ్ చేసేముందు దానిపై డిక్లరేషన్ కూడా ఇవ్వాలి. దీనివల్ల ఏ యూజర్ అయినా తప్పుడు ప్రచారం చేసే వీలుండదు. ఇదంతా అమలు చేసేందుకు ఎస్ఎం సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌పై సాంకేతికపరమైన మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక టూల్స్ రూపొందించుకోవాలి. ఇక.. కేంద్ర నిర్ణయం ఈ నెల 20 నుంచి అమలులోకి వస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పు దోవ పట్టించే కంటెంట్ పెరిగిపోయిన సంగతి తెలిసిందే. ఏది నిజమో.. ఏది అబద్ధమో తెలియకుండా ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్రం తాజా నిబంధనల్ని కఠినతరం చేస్తూ నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఈ చట్టం రక్షిస్తుంది.

## ఏఐ వినియోగంలో భారత్ జోరు




దేశీయంగా కృత్రిమ మేథ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఎంటర్‌ప్రైజ్ విభాగంలో ఏఐ/ఎంఎల్ (మెషిన్ లెర్నిగ్) కార్యకలాపాలకు సంబంధించి అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. క్లౌడ్ సెక్యూరిటీ సేవల దిగ్గజం జీస్కేలర్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ భద్రతాపరమైన సవాళ్లు గణనీయంగా ఉంటున్నాయని రిపోర్ట్ పేర్కొంది. ఏజెంటిక్ ఏఐని ఆయుధంగా ఉపయోగించకోవడం, నవకల్పనలు--భద్రత చర్యల మధ్య అంతరం భారీగా ఉండటం మొదలైనవి ఇందులో ఉన్నాయని వివరించింది. 2025 జనవరి--డిసెంబర్ మధ్య జీస్కేలర్ జీరో ట్రస్ట్ ఎక్ష?్ఛంజ్ ప్లాట్‌ఫాంపై నమోదైన లక్ష కోట్ల ఏఐ, మెషిన్ లెరి?నంగ్ లావాదేవీల విశ్లేషణ ఆధారంగా జీస్కేలర్ ఈ రిపోర్టును రూపొందించింది. ఫిబ్రవరి 16--20 మధ్య భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 జరగనున్న నేపథ్యంలో ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఎని?వడియా సీఈవో జెన్సన్ హువాంగ్, ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఆంత్రోపిక్ సీఈవో డేరియో, క్వాల్‌కామ్ సీఈవో క్రిస్టియానో ఎమోన్ తదితర దిగ్గజాలు ఈ సదస్సులో పాల్గొనున్నారు.

### నివేదిక ప్రకారం..

దేశీ కంపెనీలు 2025 జూన్--డిసెంబర్ మధ్య కాలంలో ఏకంగా 8,230 కోట్ల ఏఐ/ఎంఎల్ లావాదేవీలు నిర్వహించాయి. ఆసియా--పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో నమోదైన మొత్తం ఏఐ లావాదేవీల్లో ఇది 46.2 శాతం కావడం గమనార్హం. దీనితో ప్రాంతీయంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వం దన్నుగా నిలవడంతో పాటు ఏఐ మౌలిక సదుపాయాలు--నైపుణ్యాల అభివృద్ధిపై ప్రభుత్వ--ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏఐ సామర్థ్యాలున్న సిబ్బంది పెరుగుతుండటం, ఏఐ సేవలను వేగంగా, భారీ స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు వీలు కలి?పంచే క్లౌడ్--ఫస్ట్ విధానాలనేవి గతంతో పోలిస్తే భారత్ చాలా వేగంగా వృద్ధి చెందేందుకు తోడ్పడ్డాయి. దేశీయంగా ఏఐ కార్యకలాపాలకు దన్నుగా నిలుస్తున్న రంగాల్లో టెక్నాలజీ--కమ్యూనికేషన్ (3,130 కోట్ల లావాదేవీలు), తయారీ (1,570 కోట్లు), సర?వసులు (1,260 కోట్లు), ఫైనాన్స్--ఇన్సూరెన్స్ (1,220 కోట్ల లావాదేవీలు) ఉన్నాయి. కంపెనీల పర్యవేక్షణ సామర్థ్యాలకు మించిన వేగంతో ఎంటర్‌ప్రైజ్ ఏఐ వినియోగం పెరుగుతోంది. కానీ చాలా సంస్థల్లో కీలకమైన డేటా ఏ దశలో బహిర్గతమయ్యే అవకాశం ఉందో కనిపెట్టలేని భద్రతపరమైన లోపాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నెలకొంది. ఏఐని దేనికోసం వినియోగిస్తున్నారు, ఏ డేటాను షేర్ చేస్తున్నారనే దానిపై ఓ కన్నేసి ఉంచుతూ, లీకేజీలను కట్టడి చేసేందుకు ఎప్పటికప్పుడు తగు చర్యలను అమలు చేస్తూ ఉండాలి. మార్కెట్ డిమాండ్‌కి తగ్గట్లుగా సురక్షితమైన ఏఐ వైపు మళ్లాలంటే డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం. ప్రతికూల పరిస్థితులను సృష్టించి ఎంటర్‌ప్రైజ్ ఏఐ సిస్టంలను పరీక్షించినప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలోనే వాటి బలహీనతలు బయట పడిపోతుండటమనేది సెక్యూరిటీపరంగా నెల కొన్న రిస్క్‌లను సూచిస్తోంది. స్వతంత్రంగా ప్రణాళికలు వేసుకుని, చర్యలు కూడా తీసుకోగలిగే సామర్థ్యాలున్న ఏజెంటిక్ ఏఐ వినియోగం పెరుగుతోంది. ఈ టెక్నాలజీని ఇప్పటికే ఆయుధంగా మార్చుకుంటున్నారు. సైబర్‌క్రిమినల్స్, నిఘా గ్రూప్‌లు ఏఐని ఉపయోగించుకుని దాడులకు పాల్పడుతున్నాయనడానికి స్పష్టమైన ఆధారాలు తెరపైకి వస్తున్నాయి. ఏఐ ఏజెంట్లు నిఘా, చౌరబాటు, విస్తృత దాడుల బాధ్యతలు తీసుకుంటున్నాయి. స్వతంత్రంగా, మెషిన్ వేగంతో, భారీ స్థాయిలో సైబర్ దాడులకు దిగుతున్నాయి. ఏఐ కేవలం ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగపడే సాధనంగానే ఉండటం లేదు, నేరగాళ్లకు ఆయుధంగా కూడా మారుతోంది. డేటా చౌర్యం తీవ్ర ఆందోళనకర అంశంగా మారుతోంది. 2025లో అంతర్జాతీయంగా ఏఐ అప్లికేషన్స్‌లోకి 18,000 టెరాబైట్స్ డేటా వచ్చి చేరింది. ఇది దాదాపు 360 కోట్ల డిజిటల్ ఫొటోలకు సమానం. ఏజెంటిక్ ఏఐ చొరబడిందంటే, సంప్రదాయ రక్షణ పద్ధతులు అడ్డుకోలేవు. నిమిషాల వ్యవధిలో భారీ స్థాయిలో డేటా చౌర్యం జరిగిపోతుంది. ఈ రిస్క్‌లను ఎదుర్కొనాలంటే ఏఐని కట్టడి చేసేందుకు కంపెనీలు ఏఐనే ఆయుధంగా మార్చుకోవాలి. దాడులకు ఉపయోగపడే ఆస్కారమున్న అన్ని మార్గాలను మూసివేసేందుకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ఇంటెలిజెంట్ జీరో ట్రస్ట్ వ్యవస్థను వినియోగించుకోవాలి.

## సేంద్రియ ఆహారంతో.. ఆరోగ్యంపై సానుకూల ప్రభావం




ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించిన సేంద్రియ వ్యవసాయ సంస్థలతో కూడిన నెట్‌వర్క్ ఐఫోమ్-- ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్. జర్మనీలోని బాన్ కేంద్రంగా 1972 నుంచి పనిచేస్తోంది. 700 పైచిలుకు అనుబంధ సంస్థలకు సేంద్రియ సంబంధిత అంశాలపై చోదక శక్తిగా ఉంది. సేంద్రియ వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్ నిపుణులు ఏమంటున్నారంటే..?

### సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలేంటి?

నేల సారాన్ని పెంపొందించడం, పరిశు భ్రమైన నీటిని అందుబాటులోకి తేవటం, జీవవైవిధ్యం కోసం పెట్టుబడి పెట్టడం, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని స్థిరీకరించడం ద్వారా వాతావరణ మార్పును తగ్గించడం. నెదర్లాండ్స్‌లో డెలాయిట్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం.. రైతులందరినీ 100% సేంద్రియ సాగుకు మళ్లిస్తే పన్ను చెల్లింపుదారులు సంవత్సరానికి 1000 కోట్ల యూరోలు ఆదా చేయవచ్చని లెక్కగట్టింది. మరొక అధ్యయనం ప్రకారం.. వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లిస్తే సరఫరా గొలుసులను ప్రమాదం నుంచి రక్షించవచ్చు. ఆహార భద్రతకు దోహదపడుతుంది.

### సేంద్రియం ప్రపంచాన్ని పోషించలేదనే విషయం నిజమేనా?

రసాయనిక వ్యవసాయంలో ఉత్పాదకత స్తబ్ధుగా ఉండటంతో పాటు చాలా సవాళ్లు ఉన్నాయి. పంటల మార్పిడి పాటిస్తూ సేంద్రియ సాగు చేస్తే సాధారణ సాగుకు దీటుగా దిగుబడి వస్తుందని కెన్యాలోని చుకా, కందరాలలో జరిగిన దీర్ఘకాలిక అధ్యయనాలు నిరూపించాయి. బొలీవియాలోని అగ్రోఫారెస్ట్రీ కోకో పొలాల్లోనూ ఇది రుజువైంది.

### సేంద్రియ ఆహారం పర్యావరణానికి మేలేనా?

సేంద్రియ సాగు పద్ధతుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలు శాస్త్రీయ గణాంకాల ద్వారా ధృవీకరించబడ్డాయి. మల్చింగ్ వంటి సేంద్రియ పద్ధతులు భూమిని క్షీణింపజేయకుండా కాపాడుతాయి. మంచి దిగుబడిని ఇస్తాయని తేలింది. ఇంధన వినియోగం తగ్గి, నేల సారం పెరిగి పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుందని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

### సేంద్రియ ఆహారం ఖరీదైనది. అందుబాటులో లేదన్నది నిజమేనా?

అమెరికా వాసుల (జనవరి 2025) అభిప్రాయం ప్రకారం సేంద్రియ ఉత్పత్తులు సాధారణ ఉత్పత్తుల కంటే సగటున 52% ఖరీదైనవి. ఒక ప్రాంతంలో రైతులందరినీ స్థానిక పంటలను, సీజన్‌కు అనువైన పంటలను సేంద్రియంగా పండించటాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది. సరసమైన ధరకే అందించవచ్చు. స్థానికంగా పండించిన పంటలను స్థానికంగానే ప్రాసెసింగ్ చేసి అమ్మితే.. గ్రామీణ మార్కెట్లలో సేంద్రియ ఆహారం మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ దిశగా ప్రయత్నం జరగాలి.

### సేంద్రియ ఉత్పత్తుల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది?

ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందనటానికి బలమైన ఆధారాలున్నాయి. సేంద్రియ ఆహార ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు, శాస్త్రవేత్తలు ఇద్దరూ గుర్తించారు. యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీ అధ్యయనం ప్రకారం.. సాధారణ ఆపిల్ పండ్ల కంటే సేంద్రియ ఆపిల్‌లు 19% అదనంగా ఆరోగ్యకరమైనవని తేలింది. నేషనల్ పెస్టిసైడ్ అబ్జర్వర్ సమాచారం ప్రకారం సేంద్రియ ఆహారానికి మారటం వల్ల మూత్రంలో గడ్డి మందు గ్లైఫొసేట్ అవశేషాలు గణనీయంగా తగ్గుతాయి.

## బిలియన్ డాలర్ల... భావోద్వేగాల బిజినెస్

పెట్ ఫ్రెండ్‌షిప్

ఒంటరి తనానికి డిజిటల్ స్నేహం

ఏఐ జంతువుల పెంపకంపై పెరుగుతున్న క్రేజ్

కేర్, కనెక్షన్, కంపానియన్‌షిప్ అన్నీ ఒకే యాప్‌లో

లాభాలు అందిస్తున్న ఎమోషనల్ ఎకానమీ

టెక్ స్టార్టప్‌లకు నెక్ట్స్ యూనికార్న్ సెగ్మెంట్

బిజినెస్ డెస్క్: భారత్‌లో ఇప్పుడు కొత్త తరహా డిజిటల్ స్నేహితులు అడుగుపెడుతున్నారు. ఏఐ ఆధారిత వర్చువల్ పెట్స్ (ఏఐ పెట్స్) యువతలో వేగంగా ఆదరణ పొందుతున్నాయి. నగర జీవనంలో పెరుగుతున్న ఒంటరితనం, నిజమైన పెంపుడు జంతువుల బాధ్యతలు తీసుకోలేని పరిస్థితుల్లో ఏఐ పెట్స్ ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. భావోద్వేగంగా స్పందించడం, మాటలతో ఆదుకోవడం వంటి లక్షణాల వల్ల ఇవి యువతను ఆకర్షిస్తున్నాయి. వీటితో యూజర్లు నిజమైన జంతువును పెంచుకుంటున్న అనుభూతి పొందుతారు. వీటితో కూడా రోజువారీ రొటీన్‌ను ఫాలో అవచ్చు. ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, ఆడించడం, నిద్ర షెడ్యూల్ చూసుకోవడం వంటి పనులు చేస్తూ నిజమైన పెంపుడు జంతువును ఆడించినట్లే ఆనందిస్తారు. ఈ పెట్ అప్లికేషన్లలో వినియోగదారులు తమ పెంపుడు జంతువుకు దుస్తులు, ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు. నెలకు సగటున రూ. 30 నుంచి రూ. 60 వరకు ఖర్చు చేస్తూ, ఆ ఏఐ పెట్‌ను సంరక్షించడం, శిక్షణ ఇవ్వడం, భావోద్వేగంగా స్పందించేలా నేరి?పంచడం చేస్తున్నారు.

### పెరుగుతున్న మార్కెట్

వర్చువల్ పెట్స్ మార్కెట్ విలువ ప్రస్తుతం సుమారు 150 మిలియన్ డాలర్లని అంచనా. వెంచర్ క్యాపిటలిస్టులు ఈ రంగం 35--40 శాతం వార్షిక వృద్ధితో బిలియన్ డాలర్లకు చేరుతుందని ఊహిస్తూ అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ యాప్‌లు ప్రధానంగా సబ్‌స్క్రిప్షన్లు,ఇన్--యాప్ కొనుగోళ్లు, పెట్ యాక్సెసరీస్ ద్వారా ఆదాయం పొందుతున్నాయి.

### భవిష్యత్తు ఎలా ఉంటుంది?

వాయిస్ ఆధారిత ఇంటరాక్షన్, మల్టీప్లేయర్ ఫీచర్లు, వివిధ లొకేషన్లలో పెట్స్‌ను కలుసుకునే అవకాశాలతో ఈ రంగం మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ పెట్స్ టెక్నాలజీ నిజమైన మానవ సంబంధాల నుంచి మనుషులను దూరం చేస్తుందని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

### టమాగోచ్చి నుంచి ఏఐ వరకు

వాస్తవానికి డిజిటల్ పెట్స్ కాన్సెప్ట్ కొత్తది కాదు. జపాన్‌లో 1990లలో వచి?చన టమాగోచ్చి వీడియో గేమ్ వర్చువల్ పెట్స్‌కు బాట వేసింది. ఆ తర్వాత 2000లలో టాకింగ్ టామ్, ఫ్రెండ్స్ యాప్స్, విడ్జెట్స్ వంటి అప్లికేషన్లు పాపులర్ అయ్యాయి. ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఈ వర్చువల్ పెట్స్ మరింత అడ్వాన్స్‌డ్‌గా మారాయి. పాకెట్ పెట్, క్రిప్టో కిట్టీస్, జూమీ వంటి యాప్‌లు యూజర్లు తమ ఊహలకు అనుగుణంగా పెంపుడు జంతువులను సృష్టించుకునే అవకాశం ఇస్తున్నాయి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499